


# యాదగిరిగుట్ట ఆలయంలో విశేష పూజలు

**యాదగిరిగుట్ట మే 16(ప్రభాతవార్త):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవ స్థానంలో శని వారం స్వామి అమ్మ వార్ల కు విశేష పూజలు, హోమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. సందర్భంగా స్వామి అమ్మవార్లకు విశేష పూజలను, యాగశాలలో హోమాలను,


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 17, మే 2026 16 పేజీలు






# మీకో న్యాయం.. మాకో న్యాయమా?

**రైతుల ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు ఆపాలి**

**అధికార పార్టీ నేతలకు ప్రత్యేక నిబంధనలా..?**

**మేచర్ చెక్ లేకుండానే ధాన్యం తరలింపుపై నిరసన**

**రైతులపై దురుసుగా ప్రవర్తించారంటూ ఆగ్రహం**

**రోడ్డుపై ధాన్యం తగులబెట్టి రైతుల ఆందోళన**

**బీబీనగర్, ప్రభాతవార్త :** రైతుల ధాన్యం కొనాలని కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న అవకతవకలు ఆపాలని అధికార పార్టీ నేతలకు ప్రత్యేక నిబంధనలు ఉంటాయా అంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం మండలంలోని చిన్నరావులపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరుగుతు న్నాయంటూ రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలకు ప్రత్యేక సడలింపులు ఇస్తూ సాధారణ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా ఆలస్యం చేస్తోందని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో జరగుతున్న అవకతవకలు గుర్తించి సరిదిద్దాల్సిన అధికార పార్టీ నేతలు తన ధాన్యాన్ని పట్టకుండా మేచర్ చెక్ చేయకుండా మిల్లుకు తరలించేస్తున్నారని అందరికి ఒకలా న్యాయం జరగాలని నిలదీసిన రైతులపై దుర్భాషలాడుతూ దాడికి యత్నించరని ఆరోపించారు.



రైతులందరికీ ఒకే న్యాయం ఉండాలి. అధికార పార్టీ నేతలకు ఒకలా.. సామాన్య రైతులకు మరోలా నిబంధనలు ఉండకూడదు" అంటూ రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ధాన్యం. పట్టకుండా, మేచర్ చెక్ చేయకుండా మిల్లుకు ఎలా తరలిస్తున్నారని ప్రశ్నించగా.. రైతులపై దుర్భాషలాడుతూ దాడికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొమిరి శ్రీకాంత్ మాట్లాడుతూ అందరిలాగే ధాన్యాన్ని పట్టించి తనిఖీలు చేసి కొనుగోలు చేయాలని అడిగితే మా మీదికి దురుసుగా ప్రవర్తించరని అన్నారు. ఒక సర్పంచ్ అయిన నాపై ఇలా ప్రవర్తిస్తే సామాన్య రైతుల పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని మేచర్ చెక్ చేసి ఏ గ్రేడ్ గా పాస్ చేసి


2 లో..


# అన్నదాత సంతృప్తి

**వరి మద్దతు ధరపై రైతన్న పెదవి విరుపు**

**పెట్టుబడులకు అనుగుణంగా పెంచని మద్దతు ధర**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువ శాతం వరి సాగు**

**పొద్దు తిరుగుడు, పత్తికి అధికంగా మద్దతు ధర**

**రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సులను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం**

**నిరాశ చెందుతున్న రైతన్న**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)**
భారతదేశంలో ఎక్కువ శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు వ్యవసాయమే జీవనాధారం. ప్రతి సంవత్సరం రెండు పంటలు పండిస్తేనే కుటుంబాలు గడుస్తాయి. ఎన్నో వ్యయ,ప్రయాసలకు లోనై అన్నదాత అహర్నిశలు శ్రమించి పంటల


2 లో..







# అభ్యర్థుల డిపాజిట్లు గోల్‌మాల్..!

**తవ్వినకొద్ది వెలుగులోకి అక్రమాలు**

**దారి మళ్ళిన నిధులపై నోరు విప్పని ఉన్నతాధికారులు**

**అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు**

**లక్షల్లో ఎన్నికల నిధులు దుర్వినియోగం**

**ఎన్నికల నిర్వహణ ఖర్చులు ఇవ్వకుండానే అక్విటెన్స్‌లు**

**ఎన్నికల నిధుల్లో అక్రమాల గుట్టురట్టు..?**

**డిపాజిట్ డబ్బులు డైవర్ట్**

**రిఫండ్ మాయాజాలం**

**అభ్యర్థుల డబ్బులు ఎవరి జేబుల్లోకి?**

**డిపాజిట్ల దందా బయటపడుతుందా?**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**
జిల్లాలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భారీ ఆర్థిక అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఎన్నికలు ముగిసి ఐదు నెలలు దాటిపోయినా అభ్యర్థులు చెల్లించిన డిపాజిట్ డబ్బులు తిరిగి చెల్లించకపోవడం, ఎన్నికల నిర్వహణలో


2వ పేజీలో..


# ఎస్ఐఆర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశాలు**



## మీకో న్యాయం.. మాకు న్యాయమా..?

### మొదటి పేజీ తరువాయి..

కాంటా వేస్తున్నారో, అదే ధాన్యం మిల్లుకు వెళ్లేసరికి బి గ్రేడ్‌గా మారుతోందని ఆరోపించారు. దీంతో రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కొనుగోలు కేంద్రంలో ప్రతి బస్తాకు 2 కిలోల పైగా కటింగ్ చేసి మిల్లులకు తరలించాక అక్కడ కూడా ధాన్యాని దిగుమతి చేసుకోకుండా సుమారు నాలుగు, ఐదు రోజులు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మలగారి శ్రీనివాస్తో పాటు పలువురు నాయకులు మద్దతు తెలిపారు. సెంటర్ ఇంచార్జ్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పిట్టల అశోక్, మండల ఉపాధ్యక్షుడు గూడె శ్రీశైలం, నాయకులు సోము రమేష్, వడకాల శివగౌడ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత అసంతృప్తి

### మొదటి పేజీ తరువాయి..

దిగుబడికి కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నో ప్రతిబంధకాలు ఏర్పడినప్పటికీ అధిగ మిస్తూ ముందుకు సాగుతున్నారు. పెట్టుబడి పెరుగుతున్నప్పటికీ వెనక డుగు వేయకుండా పంటల సాగు లక్ష్యంగా ముందడుగు వేస్తున్నారు. ప్రతి ఏటా పంట చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు, తుఫానులు ఈదురు గాలులు రావడం తో నష్టపోతున్నారు. పెట్టిన పెట్టుబడి పూడక మద్దతు ధర లభించక నానా అవస్థలు పడుతున్నారు. నష్టపోతున్నప్పటికీ వ్యవసాయమే జీవనాధారం కావడంతో వృత్తిని మాత్రం వదులుకోవడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వము వానాకాలం సీజన్ కు వరికి ప్రకటి ంచిన మద్దతు విషయంలో అన్నదాత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. క్వింటాలు వరి ధాన్యానికి కేవలము 72 రూపాయలు మాత్రమే పెంచడం తో రైతన్న పెదవి విరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము పెంచిన మద్దతు ధర తమకు ఎంత మాత్రం ప్రయోజనం కలగదని స్పష్టం చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువ శాతం వరి, పత్తి పంటలను సాగు చేస్తారు. పత్తి క్వింటాలుకు మద్దతు ధర 557 రూపాయలు పెంచడంతో పత్తి రైతన్నకు ప్రయోజనం కలుగుతుంది. కానీ వరి సాగు చేసిన రైతులు మాత్రం నిరాశ వ్యక్తం చేస్తున్నారు. వరి సాధారణ రకం క్వింటా కు రాష్ట్ర ప్రభుత్వం 3000 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని సిఫారస్ చేయగా కేంద్ర ప్రభుత్వం 2,441 రూపాయలు మాత్రమే ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వరి గ్రేడ్ ఏ రకం క్వింటాకు రాష్ట్ర ప్రభుత్వం 3200 మద్దతు ధర ఇవ్వాలని కోరగా కేంద్ర ప్రభుత్వం 2,461 రూపాయలు మద్దతు ధర ప్రకటించింది. పెట్టుబడులకు అనుగుణంగా మద్దతు ధర ప్రకటించలేదని తెలంగాణ రైతులు నిరాశ చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన సిఫారసులను కేంద్ర ప్రభుత్వం పట్టించు కోలేదనేది స్పష్టమవుతుంది. వరి మద్దతు ధర ప్రకటించిన విషయంలో పలు రాజకీయ పక్షాల నాయకులు కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని విమర్శిస్తున్నారు. రైతు సంక్షేమ ప్రభుత్వమని చెప్పుకుంటూ అధికంగా పండించే వరికి మద్దతు ధర ప్రకటించడంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నిస్తు న్నారు. పండించిన ధాన్యాన్ని ఎక్కువ శాతం మధ్య దళారీలకే అమ్ముతున్నారు. కొనుగోలు కేంద్రాలకు తక్కువ శాతం మంది రైతులు ధా న్యాన్ని తీసుకెళ్లి అమ్ముతున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. సన్నాలు సాగు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వము సన్నాలు సాగు చేసిన రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నప్పటికీ ఆశించిన ప్రయోజనం కలగడం లేదంటున్నారు. ఎక్కువగా పొద్దు తిరుగుడు పంటకు 622 రూపాయలు క్వింటాకు మద్దతు ధర కేంద్ర ప్రభుత్వం పెంచింది. క్వింటా పొద్దు తిరుగుడు మద్దతు ధర 8343 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పత్తికి క్వింటాకు మద్దతు ధర 8267 రూపాయలు ప్రకటించింది. క్వింటా పత్తికి 557 రూపాయలు పెంచింది. అదేవిధంగా జొన్న, సజ్జలు, రాగులు, మొక్కజొన్న, కంది లు, పెసర, మినుములు, వేరుశనగ, సోయా బీన్, నువ్వులు, అవిసెలు, తదితర పంటలకు ఈ వానాకాలం సీజన్ కు సంబంధించి మద్దతు ధరలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పెట్టుబడి వ్యయం పై కనీసం 50!! లాభం ఉండేలా మద్దతు ధరలను ప్రకటించినట్లు కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. దక్షిణాది రాష్ట్రాల్లో ఎక్కువ శాతం వరి పండిస్తారు. ఉత్పత్తి పెరిగినప్పుడు మద్దతు ధర అందుకు అనుగుణంగా పెంచకపోవడం అన్యాయం అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి సేకరిస్తుంది. కష్టం మిల్లింగ్ రైస్ కింద ఎఫ్సీఐ ద్వారా కేంద్రం కొనుగోలు చేసి మద్దతు ధర మేరకు తిరిగి రాష్ట్రానికి చెల్లిస్తుంది. పత్తి విషయానికి వస్తే సిసిఐ నేరుగా సేకరిస్తుంది. మొక్కజొన్న, జొన్నలు, కందులు, పెసర, వేరుశనగ , మినుములు తదితర పంటలకు కేంద్రం కనీస మద్దతు ధర నిర్ణయించడమే తప్ప నేరుగా కొనుగోలు చేసే పరిస్థితి లేదు. ఆయా పంటలను పంటల మద్దతు పథకంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ ము కోరినప్పటికీ కేవలం ఎం ఎస్ పి ప్రకటించడంతోనే సరిపెట్టుకుంటుంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం మక్కలు, జొన్నలు కొనుగోలు చేస్తుంది. మొక్కజొన్నకు కేవలం పది రూపాయలు మాత్రమే మద్దతు ధర పెరగడంతో మక్కలు సాగు చేసే రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో అధికంగా సాగు చేసే వరి పంటకు సంతృప్తినిచ్చే మద్దతు ధర ప్రకటించకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం, రైతన్న అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో యాసంగి సీజన్లో 9.50 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. 991 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి దొడ్డు, సన్నధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇక పత్తి విషయానికి వస్తే గత సంవత్సరం సూర్యాపేట జిల్లాలో 83,927 ఎకరాలలో పత్తి సాగు చేశారు. కంది 1411 ఎకరాల్లో సాగు చేశారు. నల్లగొండ జిల్లాలో 5,68,010 ఎకరాలలో పత్తి సాగు చేయగా 3,010 ఎకరాలలో కంది పంట సాగు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పత్తి 1,13,193 ఎకరాలలో కంది 3,764 ఎకరాలలో సాగు చేశారు. కంది పంట కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బాగానే సాగు చేశారు. ఇంతకుముందు క్వింటాల్ కంది పంటకు ఎనిమిది వేల రూపాయలు మద్దతు ధర ఉండగా కేంద్ర ప్రభుత్వము వానాకాలం సీజన్ కు 450 రూపాయలు పెంచింది. కేంద్ర ప్రభుత్వము వానాకాలం సీజన్ కు సంబంధించి 14 రకాల పంటలకు మద్దతు ధరలు ప్రకటించిన నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ అధికారులు వానాకాలం పంటల సాగు ప్రణాళికను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎన్ని ఎకరాలలో ఆయా పంటలను సాగు చేస్తారో వివరాలను సేకరించి అంచనాలకు సంబంధించి ప్రణాళి కలను తయారు చేసి ప్రకటించే పనిలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**జూన్ 24 నుంచి జులై 25 వరకు**

**ఇంటింటి ఓటరు సర్వే**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి**

**సుదర్శన్‌రెడ్డి ఆదేశాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:




జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి సర్వే ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకా రెడ్డి, ఆర్డీఓ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, జూన్ 15 నుంచి 22 వరకు ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. జూన్ 24న ప్రారంభమయ్యే సర్వేలో బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా ఓటర్ల వివరాలు సేకరించాలని ఆదేశించారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్ర వివరాలు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రముఖుల పేర్లు జాబితాల్లో లేకపోవడం వంటి వివాదాలు తలెత్తకుండా చూడాలని అన్నారు.

ఫారం6, 7, 8 ద్వారా వచ్చే దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ అయిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి రికార్డులను నవీకరించాలని తెలిపారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి, సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఐటీ బృందానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. బీఎల్ఓలు మొబైల్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ ఏవో అంజిరెడ్డి, మండల తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అభ్యర్థుల డిపాజిట్లు గోల్‌మాల్..!

### మొదటి పేజీ తరువాయి..

ఖర్చు చేసిన పంచాయతీ కార్యదర్శులకు బిల్లులు క్లియర్ చేయకుండానే చెల్లించినట్లు అక్విటెన్సీలు సృష్టించారన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా కల కలం రేపుతున్నాయి. తవ్వినకొద్దీ కొత్త కొత్త అక్రమాల బాగోతం వెలుగులోకి వస్తుండటంతో సంబంధిత శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. జిల్లాలోని 427 గ్రామపంచాయతీలు, 3704 వార్డు స్థానాలకు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం సుమారు రూ.4.23 కోట్ల నిధులను విడుదల చేసింది. అయితే క్షేత్రస్థాయిలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులకు మాత్రం ఒక్క రూపాయి కూడా అందలేదని తెలుస్తోంది. ఎన్నికల సామగ్రి, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్, సిబ్బంది వసతి, రవాణా వంటి ఖర్చుల కోసం పలువురు కార్యదర్శులు వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వెచ్చించినట్లు సమాచారం. ఇప్పటికీ బిల్లులు క్లియర్ కాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని మండలాల్లో ఎన్నికల ఖర్చులు చెల్లించినట్లు తప్పుడు అక్విటెన్సీలు తయారు చేసి పైస్థాయి అధికారులకు పంపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు డబ్బులు అందకపో యినా అందుకున్నట్లుగా సంతకాలు తీసుకున్నారా..? లేక నకిలీ పత్రాలు సృష్టించారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందని సమా చారం. కొందరు కార్యదర్శులు ఉన్నతాధికారులకు, విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీ స్థానాలకు, 37 04 వార్డు స్థానాలకు సుమారుగా7868 మంది పోటీ చేశారు .ఇందులో 203 స్థానాలు జీసీలకు ,101 స్థానాలు బీసీలకు, ఎస్సీలకు 74 ,ఎస్టీలకు 49 స్థానాల చొప్పున సర్పంచ్ స్థానాలు రిజర్వు అయ్యాయి.

**డిపాజిట్ డబ్బులు దుర్వినియోగమే..!**

మరోవైపు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నుంచి వసూలు చేసిన డిపా జిట్ డబ్బుల వ్యవహారం ఇప్పుడు మరింత వివాదాస్పదంగా మారింది. సర్పంచ్ స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి రూ.1000 చొప్పున, జనరల్ అభ్యర్థుల నుంచి రూ.2000 చొప్పున డిపాజిట్లు వసూలు చేశారు. వార్డు సభ్యుల స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి రూ.250, జనరల్ అభ్యర్థుల నుంచి రూ.500 చొప్పున డబ్బులు తీసుకున్నారు. ఎన్ని కల నిబంధనల ప్రకారం నిర్దిష్ట ఓట్ల శాతం సాధించిన అభ్యర్థులకు ఈ డిపా జిట్ మొత్తాలను తిరిగి చెల్లించాలి. కానీ ఐదు నెలలు గడిచినా ఒక్క అభ్యర్థికీ డబ్బులు తిరిగి అందలేదని తెలుస్తోంది. ప్రతి మండలంలో డిపాజిట్ల రూపం లో సుమారు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలైనట్లు సమా చారం. జిల్లా వ్యాప్తంగా ఇది లక్షల్లోకి చేరినట్లు అంచనా. ఈ మొత్తాలు ప్రభుత్వ ఖజానాలో జమయ్యాయా..? లేక మధ్యలోనే దారి మళ్లాయా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఈ వ్యవహారంపై నోరు విప్పకుండా మౌనం పాటిం చడం అనుమానాలకు తావిస్తోంది. కొన్ని మండలాల్లో డిపాజిట్ రీఫండ్‌లకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల పేర్లు, చెల్లించిన మొత్తం, తిరిగి చెల్లించిన వివరాలు నమోదు చేసే రిజిస్టర్లు కూడా అందుబాటులో లేవని సమాచారం. దీంతో రికార్డుల తారుమారుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**డబ్బులు చెల్లిస్తామని ఏర్పాట్లు చేయించారు...**

ఎన్నికల నిర్వహణలో పనిచేసిన పలువురు సిబ్బంది మొదట డబ్బులు వస్తాయని చెప్పి ఖర్చులు చేయించారు.. ఇప్పుడు అడిగితే ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నార ని ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మరో వైపు అభ్యర్థులు కూడా తమ డిపాజిట్ డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పష్టమైన సమాధానం లభించడం లేదని వాపోతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపడితే భారీ అక్ర మాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల నిధుల విని యోగం, డిపాజిట్ మొత్తాల జమ, రీఫండ్ ప్రక్రియ, తప్పుడు అక్విటెన్సీల వ్యవహారంపై ఆడిట్ నిర్వహించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్ప టికే కొందరు బాధితులు ఆధారాలు సేకరిస్తుండగా త్వరలోనే అధికారిక ఫిర్యాదులు వెల్లువెత్తే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల నిధుల వ్యవహారం ఇప్పుడు జిల్లాలో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. విచారణ జరిగితే ఎవరెవరికి ఉచ్చులు బిగుస్తాయోనన్న భయంతో సంబంధిత అధికారుల్లో టెన్షన్ నెలకొన్నట్లు సమాచారం.

## యాదగిరిగుట్ట ఆలయంలో విశేష పూజలు

### మొదటి పేజీ తరువాయి..

స్వామి అమ్మవార్లకు విశేష సేవను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మ వార్లకు ఉదయం పంచామృతాలతో అభిషేకం గావించారు. అనంతరం స్వామి అమ్మ వార్లకు పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికలతో శుభాయమానం గా అలంకారం చేశారు .అనంతరం స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలను చేసిన అనంతరం ఉత్సవమూర్తులను సేవలో అధి ష్ఠింపజేసి ఆలయ తిరుమాడ వీధులలో ఊరేగింపు నిర్వహిం చారు. యాగశాలలో సుదర్శనం నారసింహం లక్ష్మీ గరుడ వంటి దేవతల మూలమంత్రాలతో హవనం నిర్వహించారు. అలాగే సాయంత్రం వేళ సంధ్యా సమ యంలో అమ్మవారిని ప్రత్యేక సేవలో అదిష్టింపజేసి ఆలయ తిరుమడ వీధులలో మంగళ వాయిద్యాలతో భాజ భజంత్రీలతో వేద పండితుల వేదనాధాల మధ్య వేదమం త్రాల మధ్య సుమారు గంట పాటు సేవను ఊరేగింపు చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేంద్ర చార్యులు, కిరణ్ కుమార్ ఆచార్యులు, శ్రీధరాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, నరేష్ కుమార్ ఆచార్యులు, ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి చంద్రమౌళి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# బోరుగుంతలో పడ్డ మనువడు... కాపాడబోయి తాత మృతి

### బాలుడు క్షేమం..



**మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో శనివారం ఉదయం విషాదం చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే గ్రామ ఉప సర్పంచ్ కంటు నాగమ్మ భర్త పెద్ద వెంకన్న(55) కి గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. శనివారం పొలం పనులు చేసేందుకు వెళ్లిన వెంకన్నతో మనువడు హేమాన్స్, మనవ రాలు వెళ్లారు. వెంకన్న పొలం పనుల్లో నిమగ్నం కాగా మనవడు హేమాన్ష్ బోరు కేసింగ్ పక్కన ఉన్న ఊట గుంతలో పడి పోయాడు. ఇది గమనించిన బాలుడి సోదరి కేకలు వేయగా తాత వెంకన్న బాలుడిని బయటకు తీసే క్రమంలో ప్రమాద వశత్తు గుంతలో తల కిందులుగా పడ్డాడు. దీంతో ఊపిరి ఆడక వెంకన్న మృతి చెందగా మనవడు హేమాన్స్ ని స్థానికులు బయటకు తీశారు. ఘటనా స్థలానికి మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, సీఐ పీ యన్డి ప్రసాద్, తాసిల్దార్ శ్రీనివాస్,



మిర్యాలగూడ రెవిన్యూ అధికారులు, రూరల్ పోలీసులు బోరు గుంతలోంచి తాత, మనవడిని బయటకు తీశారు. అనంతరం బోరు కేసింగ్ పక్కన ఉన్న గుంతను పూడ్చి వేశారు. వెంకన్న మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వెంకన్న మృతదేహాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ టి. రాములు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వస్కుల సూర్యం, కన్నె కంటి రామకృష్ణ, రామాచారి లు మృతదేహాన్ని పరామర్శించి సంతాపం చేశారు.

# వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్ కేసు ఛేదించిన పోలీసులు

### మైనర్ తో పాటు మరో నేరస్తుడు అరెస్టు

### నల్లగొండ డీఎస్పి శివరాంరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త మే16 ,** తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామంలో ఈ నెల 11 న వృద్ధురాలి మెడలో చైన్ స్నాచింగ్ చేసిన నిందితులను అరెస్టు చేసినట్లు నల్లగొండ డీఎస్పి శివరాంరెడ్డి శనివారం మీడియా కి తెలిపారు. ఆయన వివరాల ప్రకారం తిప్పర్తి మండలం ఎర్రగడ్డ గూడెం గ్రామం లోని ఓచెట్టు కింద కూర్చుని ఉన్న చింతమల్ల సత్యమ్మ అనే 70 ఏళ్ల వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును షైన్ ద్విచక్ర వాహనం పై వచ్చిన ఇద్దరు ఆగంతకులు లాక్కొని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు తో తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వృద్ధురాలి మెడలో బంగారుగొలుసు స్నాచింగ్ ను సీరియస్ గా తీసుకున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్ నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి నేతృత్వంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక బృందం, తిప్పర్తి ఎస్సై వి శంకర్ ఆధ్వర్యంలో మరో బృందం ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఆగంతకులు కోసం వేట మొదలుపెట్టారు. ఈ క్రమంలో నేరస్తులు అదే బైక్ వస్తున్నారని పోలీసు లకు విశ్వసనీయ సమాచారం అందింది . దీంతో నకిరేకల్ నుంచి తిప్పర్తి వెళ్లే రోడ్డుపై సీసీస్ ,తిప్పర్తి పోలీస్ లు సంయుక్తంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమయానికి షైన్ బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. అక్కడే ఉన్న పోలీసులు



పారిపోతున్న నిందితులను వెంటాడి అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి తెలిపారు . చీమలగడ్డ గ్రామానికి చెందిన బాణాల హరిచంద్ర ప్రసాద్ తో పాటు మరో మైనర్ లు నేరం అంగీకరించినట్లు విచారణలో డిఎస్పి తెలిపారు. నిందితుల నుంచి చోరీ చేసిన 30 గ్రాముల బంగారు గొలుసు తో పాటు ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసినట్లు డిఎస్పి శివరాంరెడ్డి వివరించారు .ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తుల సంచారం పెరిగే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ ఆస్తులను రక్షించుకోవాలని సూచించారు. చైన్ స్నాచింగ్ కేసు ను ఛేదించిన సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి , ఎస్ ఐ వి. శంకర్ - హెడ్ కానిస్టేబుల్స్ విష్ణువర్ధన్ గిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి,వహీద్ పాషా,శ్రీనివాస రెడ్డి, కానిస్టేబుల్స్ నరేష్,శివరాజ్,సాయి దస్తగిరి,రామ్ రెడ్డి లను డిఎస్పీ అభినందించారు.

# రసూల్‌గూడెంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

### పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు



**కట్టంగూర్, మే 16, ప్రభాతవార్త,** మండల పరిధిలోని ఐటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంలో శనివారం నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ప్రత్యేక నిధుల నుండి ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. గ్రామాల్లో రవాణా సౌకర్యాలను మెరుగుపరచడమే ధ్యేయంగా ఈ నిధులను మంజూరు చేసినట్లు పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు తెలిపారు. పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు.. రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఎంతగానో కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే రసూల్‌గూడెం గ్రామానికి ఈ నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురా వాలని ఆయన కోరారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మిస్తుండటం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే వేముల వీరేశంకి, ప్రజాప్రతినిధు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు గోలి నర్సింహా, నాయకులు అనంతుల సతీష్, బద్దం రాంబాబు, మాదగోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మారోజు వీరన్న ఆశయ సాధనకు కృషి చేద్దాం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 16** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు,పీడిత జనసామాజిక విప్లవకారుడు మారాజు వీరన్న 27 వ వర్ధంతి సందర్భంగా వీరన్న చిత్రపటానికి భీమ్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ నల్గొండ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి నాగరాజు మాట్లాడుతూ 1999 / 05/ 16 నాడు కరీంనగర్ జిల్లా నర్సింగపురంలోని ఆనాటి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం భూటకు ఎన్కౌంటర్ లో హత్య చేయబడి, భౌతికంగా దూరం అయినప్పటికీ తెలంగాణ అస్తిత్వానికి కుల వర్గ పోరాటాలకి ఆయన అందించిన సిద్ధాంతాలు నేటికి ఆదర్శనియం. బడుగు బలహీన వర్గాల జాతులకు రాజ్యాధికారం దక్కాలని 90వ దశకంలోనే ఉద్యమాన్ని నడిపిన మారోజు వీరన్న, బీసీలకు,నిమ్న వర్గాలకు చదువు ఎందుకని అగ్రవర్ణాల వారు చదువును దూరం చేస్తే,పాట రూపంలో ప్రశ్నించి ఉద్యమాన్ని రగిలించిన విప్లవ వీరుడు మారోజు వీరన్న రగిల్చిన ఉద్యమ కాగడాను భీమ్ ఆర్మీ అందుకుందని,వీరన్న అందించిన ఉద్యమ స్ఫూర్తితో ఈ అగ్రవర్ణాల ఆధిపత్య కోటలను బద్దలు కొట్టి బీసీ రాజ్య స్థాపన చేసి తీరుతాం అని అన్నారు. వీరన్న ఆశయాలను నెరవేర్చుతాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాకీ అర్జున్,చిరుమర్తి, ఉపేందర్,ముప్పిడి కుమార్, బోడ రాఖీ,మంద విష్ణు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

# ఆటో అదుపు తప్పి డివైడర్‌ని ఢీకొని వ్యక్తి మృతి

భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త



ఆటో అదుపుతప్పి డివైడర్ డివైడర్ ని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన భువనగిరి పట్టణంలో శనివారం చోటు చేసుకుంది. పూర్తి వివరాలు ఇలా భువనగిరి మండలం కూనూరు గ్రామానికి చెందిన వడి గిరి (35) వృత్తిరీత్యా ఆటోడ్రైవర్ కావడంతో భువనగిరి పట్టణంలో ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తు న్నాడు. శనివారం పట్టణ కేంద్రంలో ఆటో అదుపుతప్పి డివైడర్ కు ఢీకొని తీవ్ర గాయాలు స్థానికులు కాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టిప్పర్ ఢీకొని భార్య మృతి భర్తకు గాయాలు

భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త



మోటార్ సైకిల్ పై వెళ్తున్న భార్యాభర్తలను వెనక నుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో తీవ్ర గాయాల మహిళ మృతి చెందిన సంఘటన భువనగిరి పట్టణ పరిధిలోని మాస్కుంట వద్ద శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోట కొండూరు మండలం ఆరెగూడెం గ్రామానికి చెందిన బరిగల నరసింహులు( 51) భార్య బరిగల నవనీత (46)తో కలిసి మోటార్ సైకిల్ పై భువనగిరికి వెళ్తున్న సమయంలో వెనక నుండి అతివేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో రోడ్డుపై ఎగిరిపడి భార్య నవనీత మృతి చెందగా భర్త నరసింహులుకు తీవ్ర గాయాలు కాగా స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నరసింహులును వైద్య పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతురాలని ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

కట్టంగూర్, మే 16, ప్రభాతవార్త,



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో కట్టంగూర్ కు చెందిన నాలుగో వార్డ్ మెంబర్ ఏకుల సుజాత సైదులు పెళ్లిరోజు సందర్భంగా శనివారం కట్టంగూర్ లో 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములు గౌడ్, ఉపాధ్యక్షుడు కల్లూరి వెంకటేశ్వర్లు, సభ్యులు మంగదుడ్ల శ్రీనివాస్, ఆకుల సోమేశ్వర్, బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి, జెల్లా అశోక్, గ్రామీణ వైద్యులు చిట్టిపోలు మురళి, కడవేరు మల్లికార్జున్, వార్డు సభ్యులు ఏనుగు సైదులు పులకరం శీను ఉన్నారు.

# మిల్లర్ల దోపిడీని అరికట్టడంలో ప్రభుత్వం విఫలం..



కోదాడ, మే 16, ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చాక రైతులను నట్టేట ముంచిందని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. శనివారం మండల పరిధిలోని అల్వాల పురం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకైనా రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో చేశారా అని ప్రశ్నించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలపై ఎక్కడైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు.

రుణమాఫీ కాకపోవడం వల్ల బ్యాంకుల అప్పులు పెరిగి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కొత్త రుణాలు రాక ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామన్న హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. రైతులు పండించిన చివరి గింజ వరకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యంతో మిల్లర్లు, అధికారులు కలిసి కుమ్మక్కయి రైతులను నట్టేట ముంచారన్నారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రాష్ట్రంలో అమలు చేయాలని, రాబోయే వానాకాలం సీజన్ నుండి నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, అలాగే సేంద్రియ వ్యవసాయంపై రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర పెంచినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మామిడి తోటలను పరిశీలించారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి అశోక్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెలిపోలు చిట్టిబాబు, సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, యడ్లపల్లి రామారావు, వెంకట నరసయ్య, గోదేశి లక్ష్మణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## జనగణన పరిశీలన



నడిగూడెం, మే 16, ప్రభాతవార్త: మండలంలోని కరివిరాల, చెన్నకేశవపురం గ్రామాలలో శనివారం తాసిల్దార్ సోమపంగు సూరయ్య జనగణన నమోదు ను పరిశీలించారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా వివరాలను నమోదు చేయాలని సూచించారు. జనగణన విజయవంతానికి ప్రజలందరూ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు సహకరించాలని సూచించారు. వివరాలన్నీ పూర్తిస్థాయిలో నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఎస్ఓ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి



నడిగూడెం, మే 16, ప్రభాతవార్త: గ్రామ సమగ్రాభివృద్ధికి గ్రామస్తులందరూ సహకారం అందించాలని గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. శనివారం నడిగూడెం పంచాయతీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సౌకర్యం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.గ్రామ అభివృద్ధి చేయటకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తు న్నామని తెలిపారు.సమావేశంలో ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య,దున్నా మనీషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజు, ,గుండు మహేందర్ ప్రసాద్,కాసాని మాధవి గోపీనాథ్ పాల్గొన్నారు.

## ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ అసిస్టెంట్ లైన్మెన్



మోటకొండూర్, మే 16 ప్రభాతవా మండల కేంద్రంలో వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను మంజూరు చేయడానికి రాయికుంటపల్లి, మోటకొండూరు కు చెందిన రైతు భీమొకాల అనంత రెడ్డిఖి నుండి వప్పుల రమేష్ (టి జి ఎస్ పి డి సి ఎల్ )ఎ ఎల్ ఎం రూ. 35,000 లంచం తీసుకుంటుం డగా ఎ సి బి అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## ఆంజనేయ స్వామి వేషధారణలో వచ్చి మోసం

రాజాపేట, మే 16 : ప్రభాతవా గ్యాస్ మంజూరు అయిందని ఆంజనేయ స్వామి వేషధారణలో వచ్చి బురిడీ కొట్టి డబ్బులు స్వాహా చేసిన సంఘటన మండలంలోని పాముకుంటలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన కట్టంగూరు రాంరెడ్డి ఇంటికి ఉదయాన్నే ఆంజనేయ స్వామి వేషధారణలో గుర్తు తెలియని వ్యక్తి రావడంతో రాంరెడ్డి రూ. 20 తన భార్యకు ఇచ్చి స్వామీజీని పంపించామని చెప్పగా, డబ్బులు ఇవ్వడానికి ఆమె అతని వద్దకు వెళ్లగా నేను డబ్బుల కోసం రాలేదు మీకు గ్యాస్ ఉండగానే మరో గ్యాస్ మంజూరు అయిందని చెప్పాడు. హైదరాబాదులో ఉంటున్న తన కుమారుడికి ఫోన్ చేసి అడిగి తీసుకుంటామని ఫోన్ తీస్తున్న క్రమంలో వారి వద్ద నుంచి ఫోన్ తీసుకొని వారి కుమారుడితో ఫోన్ మాట్లాడినట్లు నటించి గ్యాస్ తీసుకోమని మీ కుమారుడు చెప్పాడని అని వాళ్ళని నమ్మించాడు. వెనుక ఆటోలో మీ దగ్గర గ్యాస్ సిలిండర్ వేసి వెళ్తారు అని చెప్పి రూ. 4 వేలు తీసుకొని అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఎంతసేపటికి ఆటో రాకపోవడంతో వచ్చిన వ్యక్తి బురిడీ కొట్టి డబ్బులు స్వాహా చేశాడని తెలుసుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.

## జాతీయ డెంగ్యూ నివారణ డే అవగాహన ర్యాలీ



మునగాల, మే 16, ప్రభాతవార్త : జాతీయ డెంగ్యూ నివారణ డే ను సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ సమాజం తో మమేకమై డెంగ్యూ వ్యాధిని నివారిద్దాం అనే నినాదంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆశ కార్యకర్తలకు ,ఆరోగ్య సిబ్బందికి సూచించారు. డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజిప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా ( తౌక పురుగులు) లేకుండా చేసుకోవాలని, దోమ తెరలు వాడాలని, కిటికీలకు జాలిలు బిగించాలని, ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో నర్సింగ్ ఆఫీసర్ సునీత , ఫార్మసీ ఆఫీసర్ శాంతయ్య, ల్యాబ్ టెక్నీషియన్ ఫణీంద్ర, ఆశాలు జ్యోతి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరం నుండి వర్క్ బుక్స్

నడిగూడెం, మే 16, ప్రభాతవార్త: 202627 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు వర్క్ బుక్స్ ఇచ్చేందుకు ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు విద్యార్థులకు వర్క్ బుక్స్ అందిస్తున్నారు. ఇక వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆరో తరగతి మొదలుకొని పదవ తరగతి వరకు వర్క్ బుక్స్ ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయం మేరకు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి వర్క్ బుక్స్ ను రూపొందిస్తుంది. తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో పుస్తకాలను ముద్రించనున్నారు. అనంతరం జిల్లా కేంద్రాలకు వర్క్ బుక్స్ సరఫరా చేస్తారు. ఈ పుస్తకాల్లో ప్రశ్నలకు సంబంధించి జవాబులు పరిమితంగా ఉంటాయి. విద్యార్థులు చదువుకొని తొందరగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థులకు ఎంతో ప్రయోజనాన్ని కలిగిస్తున్న వర్క్ బుక్స్ 202223 విద్యా సంవత్సరం నుంచి ఒకటి నుంచి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నారు. అభ్యసన సామర్థ్యాలు పెరిగేందుకు ఈ పుస్తకాలు తోడ్పడతాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖ ఆరు నుంచి 10వ తరగతి విద్యార్థులకు కూడా అందజేయాలని నిర్ణయించింది. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సోషల్ సబ్జెక్టుల వర్క్ బుక్స్ అందజేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్ లలో చదువుతున్న విద్యార్థులకు ఈ వర్క్ బుక్స్ అందజేస్తారు. ముద్రణ ప్రారంభమైంది. జూన్ నెలాఖరు నాటికి విద్యార్థులకు పుస్తకాల అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## యువజన క్రీడా కార్యక్రమాల నిర్వహణ

నడిగూడెం, మే 16, ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి 23 వరకు జిల్లాలో యువత, క్రీడాకారులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 18న వాక్ అండ్ రన్, శారీరక దృఢత్వం కార్యక్రమాలను జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో నిర్వహిస్తారు. 19న కెరీర్ నైపుణ్యత దినోత్సవం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తారు. 20న యువనాయకత్వ సదస్సు జిల్లా కేంద్రంలో జరుగుతుంది. 21న క్రీడా దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారు. 22న సేవారంగంలో యువత సామాజిక బాధ్యతను పెంపొందించే కార్యక్రమాలను జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో నిర్వహిస్తారు. 23న ఉద్యోగ సాధన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహిస్తారు. నల్లగొండలో మే 2న జరిగిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన వారికి నియామక పత్రాలు, ముఖ్యమంత్రి కప్, 2025 రాష్ట్రస్థాయి టోర్నమెంట్లో విజేతలుగా నిలిచిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు కలెక్టర్ చేతుల మీదుగా అందజేస్తారు. ఈ అవకాశాన్ని యువకులు క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## విబిజి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి

నడిగూడెం, మే 16, ప్రభాతవార్త: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో విబిజి రాంజీ చట్టాన్ని అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని వెంటనే విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీను డిమాండ్ చేశారు. ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరు గార్చే చర్యలకు పాల్పడుతుంది అన్నారు. నూతన పద్ధతులను ప్రవేశపెట్టి కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఇంతకుముందు పథకం అమలుకు 90 ని ధులు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా ప్రస్తుతం 60 శాతం నిధులు మాత్రమే ఇస్తామని ప్రకటించడం అన్యాయం అన్నారు. కేంద్ర ప్రభుత్వము కొత్త విధానాలకు తెరలేపి ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడుతుందన్నారు. సంవత్సరంలో 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలను కూడా పెంచాలన్నారు. కూలీల వేతనాలను పెండింగ్ పెట్టకుండా రెగ్యులర్గా చెల్లించాలన్నారు. వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.




# రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి



**త్రిపురారం, మే 16.**

నేల ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు భూసారాన్ని కాపాడుకునేందుకు రైతులు రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ సాగు వైపు మొగ్గు చూపాలని కంపాస్ సాగర్ వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ అన్నారు. ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్దదేవులపల్లి రైతు వేదికలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విది గా భూసార పరీక్షలు చేయించుకొని అవసరం మేరకే ఎరువులను వాడి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు యూరియా వినియోగాన్ని తగ్గించాలన్నారు. పంటల మార్పిడికి ప్రాధాన్యతనిస్తూ మార్కెట్ లో డిమాండ్ లో ఉన్న వరి వంగడాలను సాగు చేయాలన్నారు. కేవీకే ఉద్యానవన శాస్త్రవేత్త హిమబిందు మాట్లాడుతూ రైతులు వరి పంటనే కాకుండా పంటల మార్పిడిలో భాగంగా కూరగాయలు, పండ్ల తోటలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు సాగు చేయాలన్నారు. కనీసం కుటుంబ అవసరాలకు సరిపోయే పంటల సాగునైనా సేంద్రియ పద్ధతిలో చేపట్టాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి రిషిత మాట్లాడుతూ పంట మార్పిడి ఉద్యానవన శాఖ అందిస్తున్న రాయితీల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ డి భారతి, హెచ్ ఈ ఓ బి. సైదులు, ఆదర్శ రైతులు గట్టు యాదగిరి, అంబటి రాము, సోమయ్య, స్వయం సహాయక సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు



**త్రిపురారం,మే 16. ప్రభాత వార్త:.**

ఎస్సీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల కల్పన నిమిత్తం రాయితీ రుణాలు అందించే లక్ష్యంతో జిల్లా షెడ్యూల్ కులాల సహకార సంస్థ లిమిటెడ్ నిర్దేశించిన యూనిట్లకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించి నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన1,2 కేటగిరీలకు చెందిన నిరుద్యోగ యువతకు టూ వీలర్, త్రీ వీలర్, డైరీ యూనిట్, సోలార్ కు సంబంధించిన16 యూనిట్లకు లబ్ధి పొందేందుకు నిర్ణీత సమయంలోగా 163 మంది ఓబి ఎంఎంఎస్ అంతర్జాలం ద్వారా దరఖాస్తు సమర్పించిన అర్జీదారులలో క్లస్టర్ బ్యాంకర్ల సమక్షంలో 130 మంది కి ఇంటర్వ్యూలునిర్వహించినట్లు తెలిపారు. ఇంటర్వ్యూలో పాల్గొని ప్రభుత్వ నిర్దిష్ట మార్గదర్శకాల మేరకు లబ్ధిదారుల సిబిల్ కోర్ ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఇన్చార్జి ఎం పి ఓ వల్లాల శివ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరి భరద్వాజ్, జూనియర్ అసిస్టెంట్ బుర్రి సరిత, బ్యాంకర్లు, సిబ్బంది మంజుల తదితరులు పాల్గొన్నారు

# తక్కువ ఖర్చుతో అధిక దిగుబడినిచ్చే వంగడాలు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన



**తిరుమలగిరి సాగర్ మే 16,ప్రభాతవార్త**

: శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో రైతులకు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై అహగాహన కల్పించి రైతులకు క్షేత్ర స్థాయి సమస్యలకు పరిష్కారం అందించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యాక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త, డాక్టర్ ఎన్ నళిని మాట్లాడుతూ తక్కువ యూరియా వాడకంపై, పంటమార్పిడి విధానం, సమగ్రా పోషక నిర్వాహణ, పురుగులు, తెగుళ్ళ యాజమాన్యం, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడినిచ్చి వంగడాలు మరియు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. జి స్వాతి, వ్యవసాయి శాస్త్రవేత్త మాట్లాడుతూ సాగు నీటిని ఆదా చేయాలని, అవసరం మేరకే రసాయనాలు వాడాలని సూచించారు. వ్యవసాయ అధికారి గంట హర్షిత మాట్లాడుతూ నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మరియు పంట కొయ్యలను కాల్చకుండా నేలలో కలియ దుక్కాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు మాట్లాడుతూ శాస్త్రీయ విధానాల్లో పంటలు పండించాలని, అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి సమీర్ పాషా, ఆదర్శ రైతులు, గ్రామ రైతులు పాల్గొన్నారు

# అమ్మకు అక్షరమాల కార్యక్రమం పై అవగాహన

**హాలియా, ప్రభాతవార్త, మే 16:**

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో అమ్మకు అక్షరమాల (ఉల్లాస్) కార్యక్రమానికి సంబంధించి మెప్మా రిసోర్స్ పర్సన్స్, ఎస్ ఎల్ ఎఫ్ అధ్యక్షులకు, ఓబీ మెంబర్స్ కు శనివారం మున్సిపాలిటీ సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాలియా మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ చదువు రాని వారికి చదువు చెప్పి చదవటం, అక్షరాలు రాయటం, అంకెలను గుర్తించడం వంటివి నేర్పడేమే ఉల్లాస్ కార్యక్రమం అని అన్నారు. నిరక్షరాశులై, సమస్యలతో బాధపడే మహిళలకు రక్షణ కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని అన్నారు. మహిళా సాధికారత లో భాగంగా 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయసు గల మహిళలకు అక్షర జ్ఞానము అందించడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ ఉల్లాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం టీఎంసీ పద్మ తన సొంత ఖర్చులతో రిసోర్స్ పర్సన్ లలో ఉత్సాహంగా పనిచేసిన, ఇచ్చిన టార్గెట్లు త్వరగా పూర్తిచేసిన రిసోర్స్ పర్సన్స్ (శిశి) లకు బహుమతులను ప్రధానం చేశారు. అందులో ప్రథమ బహుమతి, తీ. శ్రీవాణి, వి. సుశీల, ద్వితీయ బహుమతి వి. పద్మ, తి .నాగరాణి, తృతీయ బహుమతి బి. ప్రమీల, శి. రేణుకలు ఉన్నారు. కార్యక్రమంలో మెప్మా టిఎంసి పద్మ, శివ కుమార్,మరియు రిసోర్స్ పర్సన్స్ తదితరులు పాల్గొన్నారు



# కల్లు గీత కార్మికుల హామీలను అమలు చేయాలి



**హాలియా, ప్రభాతవార్త, మే 16:**

ఎన్నికల్లో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ పుల్లయ్య అన్నారు. శనివారం కల్లుగీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు నర్సింగ్ సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికులు గీసుకునే చెట్లని రియల్ ఎస్టేట్ వ్యాపారులు నరికి వేస్తున్నారు దానికి కఠినమైన చర్యలు, చట్టరీత్యా తీసుకొని దానికి జీవో ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సొసైటీ అర్హులకు ఐదు ఎకరాల భూమి 560 జీవో ప్రకారము కేటాయించాలని, ప్రతి సొసైటీలో గుర్తింపు కార్డు ఉన్న గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్లు అందజేయాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి నాలుగు వేల రూపాయలు వెంటనే అందివ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కార్యదర్శులు కాట్నం పరమేష్, ఉపాధ్యక్షుడు కాసాని సత్తయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బొడ్డు లక్ష్మమ్మ, పానుగుండ్ల సైదులు ఉపాధ్యక్షుడు, కట్నం నవీను, వడ్డేగోని వెంకన్న, వడ్డే గోని యాదయ్య, వడ్డేగోని సత్యనారి, నర్సింగ్ సిద్దు, పానుగుండ్ల కొండల్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నవెంకులు మృతదేహానికి దైద రవీందర్ ఘన నివాళి

### దహన సంస్కారాల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం



**నకిరేకల్, ప్రభాతవార్త, మే 16,**

నకిరేకల్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కల్లేపెల్లి చిన్న వెంకులు అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ శనివారం మృతుడి నివాసానికి వెళ్లి చిన్న వెంకులు మృతదేహంపై కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చింత పున్నమయ్య, ఎలిజాల నాగరాజు, కోవే యాదగిరి, చింత శ్రీకాంత్, కల్లేపెల్లి రామకృష్ణ, పెద్ద యాదగిరి, ఇస్తారి, శ్రీను, ప్రమోద్, చింతమళ్ల వెంకన్న, పరశురాములు, గోవర్ధన్ తదితరులు ఉన్నారు

# చండూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం



**చండూరు,మే16,ప్రభాతవార్త:**

చండూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశంతో కలిసి 10 అంశాలతో కూడుకున్న "మన ప్రాంతం మన బాధ్యత" అనే బ్రోచర్లను మున్సిపాలిటీ కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ మన ఇంటి నుండి ప్రారంభమైన చిన్నచిన్న అడుగులు చండూరు మున్సిపాలిటీకి పెద్ద మార్పు అవుతుందని అన్నారు. ప్రజలందరూ బాధ్యతతో మెలగాలని, చండూరు పరిశుభ్రత అభివృద్ధికై 10 అంశాలను ఈ బ్రోచర్లో వివరించామని, ఇందులో చెప్పిన విధంగా చండూరు అభివృద్ధికై మున్సిపాలిటీలోని ప్రజలందరూ సహకరించాలని కోరారు. మెయిన్ రోడ్డు మీద ఫ్లెక్సీలు ఉండకూడదని, రోడ్డుకిరువైపులా డ్రైనేజీకి బయటి భాగాల్లోనే ఫ్లెక్సీలుపెట్టాలని తెలిపారు. మెయిన్ రోడ్లపై చెత్తను పోయరాదని, చెత్తబుట్టలను వాడి మున్సిపాలిటీ చెత్తను సేకరించే వాహనాలు వచ్చినప్పుడు వేయాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పందులు ఉండకుండా చర్యలు ప్రారంభమయ్యాయని, పెంపకం దారులకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని తెలిపారు. మెయిన్ రోడ్లపై వ్యాపారం నిర్వహించే తోపుడు బండ్లు డ్రైనేజీ బయట భాగంలో పెట్టుకోవాలని తెలిపారు. నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, వృధాగా ఎక్కడైనా నీరు పోతే మున్సిపాలిటీకి తెలియపరచాలని తెలిపారు. ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు పెరగకుండా ప్లాట్ల యజమానులు చూసుకోవాలన్నారు. ప్లాస్టిక్‌ను వాడకుండా కాగితం, బట్ట సంచులను వాడాలని తెలిపారు. కొత్తగా నిర్మిస్తున్న గృహాలకు అనుమతిని తీసుకోవాలని, ఇంటి పన్ను చెల్లించాలని, దుకాణం దారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలన్నారు. ప్రజలను చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. వీటితోపాటు ప్రజలు సెల్‌ఫోన్‌లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, టూ వీలర్ నడిపేటప్పుడు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. డ్రగ్స్ ఎవరైనా వాడుతున్నారని తెలిస్తే పోలీసులకు తెలపాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ అంశాలతో ఉన్న బ్రోచర్లను విడుదల చేసి ప్రజలను చైతన్యపరుస్తున్నామని తెలిపారు. వీటన్నింటిని చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం విజయవంతం చేయుటకు కంకణ బద్ధులై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే పరిశుభ్రతలో భాగంగా చండూరులోని అన్ని డ్రైనేజీల్లో ప్రతినెలా బ్లీచింగ్ చల్లిస్తున్నామని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నామని, ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. మున్సిపాలిటీలోని అన్ని కాలనీలలో మంచినీటిని అందిస్తున్నామని, త్వరలోనే సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, మున్సిపాలిటీని అభివృద్ధిలో పయనింపజేస్తూ, ప్రజల మన్ననలను పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కమిషనర్ ఎల్ మల్లేశం, మున్సిపల్ కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, ఋషిపాక వాసు, సామ సుజాత యాదవ రెడ్డి, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కొండ్రెడ్డి మధు, కోడి సుష్మా వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్, కటకం రమేష్, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, మొగుదాల సత్తమ్మ వెంకన్న, సలీమా షరీఫ్, సాయిరాం, అరవింద్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.




## ఉడతలపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధం

**చండూరు రూరల్,మే16,ప్రభాతవార్త:**



చండూరు మండలంలో గల ఉడుతలపల్లి గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సర్పంచ్ కావలి శివాని సురేష్ మాట్లాడుతూ మద్యం వ్యసనంతో ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా, మానసికంగా దెబ్బతింటున్న నేపథ్యంలో ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బెల్ట్ షాపుల నిర్మూలనకు గ్రామస్తులంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, గ్రామ ఉపసర్పంచ్ శిలుముల రజిత రమేష్, వార్డు సభ్యులు ఋషిపాక సరిత శంకర్, గంట అరవింద్, కావలి అశోక్, ఋషిపాక. వీర ప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

## జలశక్తి అభియాన్ కార్యక్రమం ...





**చండూరు రూరల్,మే16,ప్రభాతవార్త:**

తాస్కాని గూడెం, ఇడికూడ బోడంగిపర్తి, పుల్లెంల, శిర్ధ పల్లి గ్రామాల్లో జలశక్తి అభియాన్‌లో భాగంగా శనివారం కళాజాత బృందాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వేముల పుష్ప వీరేశంకళాజాత బృందం ఆధ్వర్యంలో ఆయాగ్రామాల్లో ఏర్పాటు చేసిన సభలలో కళాజాత బృంద సభ్యులు తమ ఆట, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనలద్వారా నీటి సంరక్షణ, వర్షపు నీటినిల్వ పద్ధతులు, ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా చైతన్య పరిచారు. ఎంపిడివో మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల, వర్షపు నీటిని సంరక్షి ంచుకోవడం మన అందరి బాధ్యత అని, జలశక్తి అభియాన్ ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించి, వర్షపు నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఒక ఉద్యమంలా చేపట్టా లన్నారు. గ్రామాల్లోని ప్రతి ఇంటి పరిధిలోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ నీటి పొదుపు పద్ధతులను పాటించాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతతోపాటు నీటి సంరక్షణపై పంచాయతీ పాలకవర్గాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడంగిపర్తి సర్పంచ్ బొమ్మల సుగుణ, తాస్కానిగూడెం సర్పంచ్ శకొండా రజిత రవి, పుల్లెంల సర్పంచ్ ముక్కముల వెంకన్న, పాల్వాయి రమాదేవి, శిర్ధపల్లి సర్పంచ్ దామెర రాములు, డిఆర్డిఎ నుండి డీపీఎం సోమయ్య, ఏపీఎం యాదయ్య, ఎంపీవో కోటి, ఉపాధిహామీ సిబ్బంది, కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**మర్రిగూడ,మే16,ప్రభాతవార్త:**

మర్రిగూడ మండల కేంద్రంలోని 2,3వ వార్డులలోని ఎస్సీ కాలనీలో కొన్ని ఏళ్లుగా మురుగు కాల్వలు సరిగా లేకపోవడంవల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు, వర్షాల సమయంలో వరద నీరు రోడ్లపై పారడంతో తీవ్ర అపరిశుభ్రత నెలకొని కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యని గుర్తించిన సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టారు. మొదట విడతలో భాగంగా నూతన భూగర్భ మురుగు నీటి కాలువను ముత్యాలమ్మ గుడి నుండి రైతు వేదిక వరకు పూర్తి చేయించారు. దీంతో కాలనీ ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులకు డ్రైనేజీ వ్యవస్థ శాశ్వత పరిష్కారం చూపడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేయడం చేశారు. మున్ముందు మర్రిగూడ గ్రామ పంచాయతీలో ఓపెన్ డ్రైనేజీ వ్యవస్థను తీసివేస్తూ గ్రామ పంచాయతి పరిధిలో మొత్తం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వచ్చే విధంగా కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొని సర్పంచ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

## జాతీయ డెంగ్యూ దినోత్సవంపై అవగాహన ర్యాలీ

**మర్రిగూడ,మే16,ప్రభాతవార్త:**

జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని మర్రిగూడలో జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది డెంగ్యూ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని అరికట్టాలని సూచించారు ఈ సందర్భంగా వైద్యాధికారి సూచించారు. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగానిర్వహించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ డెంగ్యు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించాంరు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డా. కల్యాణ్ చక్రవర్తి, దేవరకొండ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ రాహుల్, వైద్యులు దీప్, కృష్ణకుమారి, నగేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శాలిని, డాక్టర్ దీపక్, సూపర్వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డ్రైవర్లు



**కొండమల్లేపల్లి,మే16,ప్రభాతవార్త:**

కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన రమావత్ రవి అనే డ్రైవర్ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. రెండు రోజుల క్రితం అతడికి నల్గొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో గుండె ఆపరేషన్ చేసి స్టంట్‌లు వేశారు. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి, దేవరకొండ ప్రైవేట్ యూనియన్ ఓనర్లు, డ్రైవర్లు 70వేల రూపాయల పోగు చేసి రవి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. తోటి మిత్రుడు ఆపదలో ఉంటే తోడుగా మేమున్నామంటూ ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వడం గర్వించదగ్గ విషయమని పలువురు యూనియన్ సభ్యులను మెచ్చుకున్నారు. తమ తోటి మిత్రుడికి మేమున్నామనే ధైర్యం ఆ కుటుంబానికి ఇవ్వడం మా బాధ్యత అని యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఇలా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని మానవత్వంతో ఆదుకుంటే వీరిని ఆదర్శంగా తీసుకొని మరికొన్ని యూనియన్లు సంఘాలు ముందుకు వస్తాయని పలువురు స్వచ్ఛంద సంస్థల వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ప్రతిరోజు మజ్జిగ పంపిణీ అభినందనీయం...



**కొండమల్లేపల్లి,మే16,ప్రభాతవార్త:**

కేఎంపీ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమని సోలిడార్ తెలంగాణ బదిరుల పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన వంద కేజీల పెరుగును శనివారం చలివేంద్రానికి అందించి బాటసారుల దాహార్తిని తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు. మండుతున్న ఎండలకు ప్రజలు అల్లాడిపోతున్నారని ఇలాంటి సమయంలో మంచినీళ్లు దొరకడమే కష్టమని, అలాంటిదే దాతల సహకారంతో సంస్థ నిర్వాహకులు ప్రతిరోజు మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కేయంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు దార్ల భాస్కర్‌ను అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, అలుగుబెల్లి నాగార్జున రెడ్డి, బొడ్డుపల్లి మల్లికార్జున్, పొగాకు మల్లేష్ యాదవ్, ఆడెపు శోభన్, తదితరులు ఉన్నారు.

## వంట గ్యాస్ అందించేలా చర్యలు తీసుకోవాలి



**మర్రిగూడ,మే16,ప్రభాతవార్త:**

వంటగ్యాస్ అందించడంలో నిరక్ష ్యంల్ల వహిస్తున్నారని, సకాలంలో తమకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండలం వెంకేపల్లి గ్రామస్తులు శనివారం మర్రిగూడ తహసిల్దారు జక్కర్తి శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు. చర్లగూడ ప్రాజెక్టు ముంపు గ్రామమైన వెంకపల్లి గ్రామస్తులను గ్యాస్ ఏజెన్సీలు సకాలంలో అందించకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిలిండర్లతో ధర్నా నిర్వొంచారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీతో మాట్లాడి న్యాయం చేకూరుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తోపాటు పలువురు నాయకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుంది

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన విప్ వేముల వీరేశం



**నకిరేకల్, కేతేపల్లి, ప్రభాత వార్త. మే 16,** రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం చివరి గింజ వరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడవద్దని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మండలంలోని తాటికల్, మంగళపల్లి, కేతేపల్లి మండలంలోని ఇనుపాముల, చీకటిగూడెం గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను అధికారులతో కలిసి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విప్ వేముల మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందని, రైతుల ఖాతాల్లో 48 గంటల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలపై విమర్శలు చేస్తూ, కొన్ని పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో జూన్ నెల వరకు కూడా ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా నిర్వహించలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రైతుల వద్ద నుంచి ఎవరూ డబ్బులు తీసుకోవద్దని, దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని కొనుగోలు కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి లేదా అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కల్వర్టు నిర్మాణంతో రైతుల సమస్య పరిష్కారం

### రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎం ఎల్ ఏ



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 16** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల సమస్యలు పరిష్కరించేందుకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అహర్నిశలు కృషి చేస్తున్నారని చెర్వుగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్ గడ్డం పశుపతి అన్నారు. నార్కెట్ పల్లి మండలంలోని ఏపీ లింగోటం గ్రామం నుండి పోతనేనిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో కల్వర్టు లేకపోవడంతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించారు. కల్వర్టు నిర్మాణం కోసం ఎంపీ నిధులు మంజూరు అయ్యేలా కృషి చేశారు. శనివారం కల్వర్టు నిర్మాణనికి చెర్వుగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం పశుపతి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కల్వర్టు పూర్తయితే రైతుల సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. పదవి వచ్చినా రాకున్నా గ్రామ అభివృద్ధి తన బాధ్యతగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో సిసి రోడ్లు, మురికి కాలువలు, వీధి దీపాల ఏర్పాటు, స్తంభాలు, వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఏపీ లింగోటం గ్రామం నుండి పరడ గ్రామం వరకు,ఏపీ లింగోటం గ్రామం నుండి పోతనేనిపల్లి గ్రామం వరకు రోడ్డు నిర్మాణం విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. త్వరలోనే ఈ రెండు రోడ్ల నిర్మాణం కూడా చేపడతామని పశుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పనస సరోజ వెంకయ్య, ఉపసర్పంచ్ కొరివి శంకర్, 8వ వార్డు సభ్యులు ఓరుగంటి నవ్య శివ, చెరువుగట్టు ఆలయ ధర్మకర్త గద్దగూటి యాదగిరి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు తండ సైదులు, బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, ఉగ్గేపల్లి ఆంజనేయులు, మెడబోయిన ఐలయ్య, ఓరుగంటి రాములు, ఎస్కె గోరేమియా, బెల్లి వెంకన్న, మేకల మహేష్, బుజ్జెమియ పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సుతో విస్తృత ప్రయోజనాలు

### - ప్రొఫెసర్, ప్రధానాచార్యులు బెల్లి యాదయ్య



**నకిరేకల్, ప్రభాతవార్త, మే 16,** కృత్రిమ మేధస్సుతో నవకల్పనలు రూపొందించవచ్చుని, విద్య, వైద్యం, ఎకానమీ, కామర్స్, కళలు, టెక్నాలజీ తదితర రంగాల్లో కృత్రిమ మేధస్సు విస్తృత ప్రయోజనాలను అందిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాదయ్య అన్నారు. నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యావారోత్సవాలలో భాగంగా ఆరో రోజు నిర్వహించిన కృత్రిమ మేధస్సు - నవకల్పనోత్సవం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్ ఏఐ) ద్వారా అనేక నవకల్పనలు సాధ్యమవుతున్నాయని, అభివృద్ధి చెందిన దేశాలన్నీ ప్రస్తుతం ఏఐ ఆధారిత సాంకేతికతలతో ప్రపంచంలో ముందంజలో నిలుస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంపొందించుకుని, వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేయాలని సూచించారు. అమెరికా, చైనా, సింగపూర్, అరేబియా దేశాలు ఉత్పాదకత మరియు సేవారంగాల్లో ఏఐ వినియోగంతో ముందంజలో ఉన్నాయని, భారతదేశం కూడా వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే విద్యార్థులు ఏఐ ఆధారిత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం అత్యవసరమని అన్నారు. అంతకుముందు కృత్రిమ మేధస్సు - లాభనష్టాలు అనే అంశంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల భౌతికశాస్త్ర సహాచార్యులు జి. శ్రీనివాస్, విద్యావారోత్సవాల కన్వీనర్, వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, డా. శ్రీనివాసాచారి, హరిత, డా. శంకర్, ఉపేందర్, శివశంకర్, రవీందర్, నర్సింహాచారి, సుభాషిణి, సిబ్బంది వెంకన్న, సుదర్శన్, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల జీవితాలతో ఆటలాడొద్దు....

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 16** తెలంగాణ రాష్ట్ర లో ఉన్న గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత ఆరు నెలల నుండి ప్రభుత్వం వారి జీతాలు జమ చేయడం లేదని, దీంతో కార్మికుల కుటుంబాలు గడవడం కూడా చాలా కష్టంగా ఉందని బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపంగి దిలీప్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రభుత్వ సైట్ ను ఓపెన్ చేసి కార్మికుల జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. పరిస్థితి ఇలాగే ఉంటే పారిశుద్ధ్య కార్మికుల అండగా నిలబడి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మేడి వాసుదేవ్, 12వ వార్డ్ మెంబెర్ చెరువుగట్టు దేవస్థానం డైరెక్టర్ పాలే మహేష్, మేడి అశోక్, రాజు, భూపాల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.






## యు టి ఎఫ్ పూర్వ మండల అధ్యక్షుని అకాల మరణానికి సంతాపం

**చిట్యాల, మే 16, ప్రభాతవార్త**

మండలంలోని ఎలికట్టె వాసి, నేరడ ప్రాథమిక పాఠశాల పూర్వ ప్రధానో పాధ్యాయుడు, పూర్వ యు టి ఎఫ్ చిట్యాల మండలం అధ్యక్షుడు తేలుకుంట్ల వెంకటేశ్వర్లు హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆకాల మరణం చెందటం పట్ల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు కుటుంబానికి సానుభూతి తెలియ చేశారు. యుటిఎఫ్ సంఘం బలోపేతానికి కృషిచేసిన వెంకటేశ్వర్లు మరణం సంఘానికి తీరని లోటు అని, ప్రధానోపాధ్యాయులుగా కూడా విశేషంగా కృషి చేశారని యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా కార్యదర్శి కుకుడాల గోవర్ధన్, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బడుగు అరుణ, మండలం యుటిఎఫ్ అధ్యక్షుడు ఏశమల్ల నాగయ్య, ప్రధాన కార్యదర్శి జి.సతీష్ తదితరులు సంతాపాన్ని ప్రకటించారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నియామకం పట్ల హర్షం

**చిట్యాల, మే 16, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ నియామకాన్ని తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీతో పాటు ఉమ్మడి జిల్లా స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమరవీర కుటుంబాలకు, ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల కుటుంబాలు, అలాగే ఎన్నో కష్టనష్టాలు భరించి ఉద్యమంలో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని ఆయన పేర్కొన్నారు. అయితే రాష్ట్ర స్థాయి కమిటీతో పాటు, ప్రతి ఉమ్మడి జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. స్థానిక స్థాయిలో కమిటీలు ఉంటే నిజమైన ఉద్యమకారులను గుర్తించడం సులభమవుతుందని, అర్హులైన వారందరికీ న్యాయం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

**చిట్యాల రూరల్, మే 16, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఆదివారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు తర్ర వెంకటేష్ యాదవ్ సౌజన్యంతో కొనుగోలు చేసిన మజ్జిగ ప్యాకెట్లను సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ కూలీలకు అందజేశారు. అదేవిధంగా కూలీలకు అత్యవసర సమయంలో ఉపయోగపడే ప్రథమ చికిత్స పరికరాలు (ఫస్ట్ ఎయిడ్ కిట్) ను క్షేత్రసహాయకులకు సర్పంచ్ అందజేశారు. ఉపాధి కూలీలు ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేశగోని మల్లేష్, కారోబార్ బొంగు వెంకటేష్, వలిగొండ లింగయ్య, చాంద్ పాషా, ఎరసాని నర్సింహ, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్





**నల్గొండ, ప్రతినిధి ,ప్రభాతవార్త ,మే 16** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఈఆర్వోలు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ తహసిల్దార్ లతో ఇదే విషయంపై సమీక్షించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా బి ఎల్ ఓ లు లేని చోట తక్షణమే బిఎల్ఓ లను నియమించాలని, ఎక్కడైనా సూపర్వైజర్లు లేనట్లయితే తమ దృష్టి తీసుకురావాలన్నారు. షెడ్యూల్ మొదలయ్యేలోగా ఓటరు మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని, తప్పనిసరిగామినిట్స్ రికార్డ్ చేయాలని ఆదేశించారు. సాదా బైనామ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. భూ బారతి దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని చెప్పారు. అంతకుముందు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సర్ కు సంబంధించిన షెడ్యూల్ విడుదలైనందున షెడ్యూల్ ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. దీనికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, ముఖ్యులు, ప్రముఖ ఓటర్ల మ్యాపింగ్ ను. మరోసారి తనిఖీ చేసుకోవాలని, ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ధికారులు, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల హెడ్ క్వార్టర్ తహసిల్దారులు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు




## రైల్వే ఉద్యోగాల ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి

డిండి, మే 16, ప్రభాతవార్త,



రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిండి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టుకార్డ్ ఉద్యమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రైల్వే శాఖలో సుమారు 2.75 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నియామకాలు చేపట్టకపోవడం యువతకు అన్యాయమన్నారు. మరోవైపు 2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయం కూడా యువత భవిష్యత్తును దెబ్బతీస్తుందని విమర్శించారు. రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు ఫలితాలు పెండింగ్‌లో ఉంచడం, ఖాళీల భర్తీపై నిర్లక్ష్య వైఖరి అవలంబిం చడం సరైన చర్య కాదన్నారు. వెంటనే రైల్వేలోని అన్ని ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్.ఆర్.బి. ఫలితాలను విడుదల చేయాలని, ఉద్యోగాల కోత నిర్ణయాన్ని రద్దు చేయాలని, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రికి లేఖల రూపంలో తమ నిరసనను తెలియజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కోశాధికారి నాయక్ మధుకర్, ఎండీ ఆదిల్, బుషిపాక గోవర్ధన్, కళ్లెం సిద్దు, శశివరన్, రజనీకాంత్, కొండల్, బాలకృష్ణ పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 16



అమావాస్య సందర్భంగా శనివారం విశ్వహిందూ పరిషత్ నల్లగొండ జిల్లా వారి ఆధ్వర్యంలో ప్రసిద్ధ సేవ క్షేత్రం నల్గొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో చేర్వుగట్టు గిరిప్రదక్షిణ కార్యక్రమం.. స్వామి వారి అనుగ్రహం తో దిగ్విజయం గా నిర్వహించారు. గిరిప్రదక్షిణ అనంతరం స్వామి వారి అభిషేకం, అర్చన తదితర పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అత్యంత మహిమాన్వితమైన అరుణాచల గిరి ప్రదక్షిణ తో సమానం చెరువుగట్టు ప్రదక్షిణ అని,నమ్మినవారికి కొంగుబంగా అన్ని కోరికలని తీర్చే అంత మహిమాన్వితమైనదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉంధ్యాల ప్రకాష్ రెడ్డి, వి హెచ్ పి నల్లగొండ జిల్లా ధర్మాచర్యా సంపర్క ప్రముఖ్ మాట్లాడుతూ చెరువుగట్టు శ్రీ శ్రీ శ్రీ పార్వతి సమేత జడల రామలింగేశ్వర స్వామి ఈ ఆలయం ఎంతో పవిత్రమైనది పరశురాముడు 108వ విగ్రహంగా ఈ శివలింగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఎన్నో ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఆలయం చాలా పుణ్యమైనది పవిత్రమైనది ఇక్కడ కోరికలు కోరుకున్న వారికి కొంగుబంగారంగా నెరవేరుతాయని,ఇక్కడ గిరి ప్రదక్షణ చేయడం వల్ల ఎన్నో కోట్ల జన్మలకు ముక్తి లభిస్తుందని అన్నారు.కనుక చెరువుగట్టులో గిరి దర్శనం అనేది చాలా ప్రాముఖ్యతతో,కోరుకున్నది కనుక భక్తులందరూ వినియోగించుకొని వాళ్ళ ఇది ఒక మంచి మార్గమని వివరించడం చెప్పడం జరిగింది కనక ప్రతి ఒక్కరు అమావాస్య రోజు ఉదయం 6:30 గంటలకి గిరి ప్రదక్షణ లో పాల్గొని భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజించి వాళ్ళ కోరిక నెరవేర్చుకుని ముక్తి పొందవలసిందిగా కోరారు. కార్యక్రమంలో గురుస్వామి వెంకటయ్య , నాగరాజు, లింగస్వామి, కంబంపాటి శంకర్, వెంకటయ్య, వి.లోవిత్ చంద్ర రెడ్డి, ఆంజనేయులు చారి, మరియు ఇతర భక్తులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో కోతుల పట్టివేత...

### ప్రజలకు ఉపశమనం.



**దేవరకొండ,మే 16, ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలోని 20 వార్డులలో కోతుల సమస్య తీవ్ర రూపంలో ఉండేది.ఇటీవల కోతులపై మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ తాను చైన్ పర్సన్ గా ఎన్నికైన మరుసటి రోజు నుండి కోతుల తరలింపు చర్యలు చేపడతానని తెలిపి అదే విధంగా చర్యలు చేపట్టి ఇప్పటికే 50 కోతులకు పైగా తరలించగా, శనివారం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కోతుల బోనులో పడిన15 కోతులను పర్యవేక్షించారు. వీటిని మున్ననూరు ఫారెస్ట్ కు తరలించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ , కోతుల నిర్వాహకులు సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్, మే 16, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు తాలు, తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండలంలోని కురుమర్తి గ్రామ గోదాంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం రైతుల ఇబ్బంది పడకుండా మరో కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ రైతుల పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతుల శ్రమకు తగిన గౌరవం దక్కేలా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా కొనుగోళ్లు నిర్వహించా లని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే తన దృష్టికి తీసుకు రావాలని పేర్కొన్నారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి, స్థానిక సర్పంచ్ దార సత్తెమ్మభిక్షం, మాజీ సర్పంచ్ బూరుగు శ్రీను, రెవిన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు, స్థానిక నాయకులు ఉన్నారు.

## చెరువుల క్షేత్రస్థాయి పరిశీలన

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 16

అధికారులు చెరువుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. శనివారం మండలంలోని నార్కట్పల్లి చెరువు బ్రాహ్మణ వెల్లంల నల్లచెరువులను నల్లగొండ జిల్లా ఇరిగేషన్ సర్కిల్ ఎస్ఇ బద్రునాయక్, డి ఈ పిచ్చయ్య, ఏ ఈ జాను నాయక్, మండల స్థాయి ఇంజనీర్లు సంబంధిత అధికారులతో కలిసి చెరువులను పరిశీలించి పలు అంశాలను చర్చించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు మండల ఇంజనీర్లు స్థానిక నాయకులు జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు , తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

## డిండి మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ నిరసన

**డిండి, మే 16, ప్రభాతవార్త,** దేశాన్ని పాలించడం చేతకాకుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే పదవి నుంచి దిగిపోవాలని సీపీఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం డిండి మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ముందు దేశంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ కొరత లేదంటూ హంగు, ఆర్భాటాలతో ప్రచారాలు చేసిన ప్రధాని మోడీ.. ఎన్నికలు ముగియగానే అసలు రంగు బయటపెట్టారని కనకాచారి విమర్శించారు. ఫలితాలు వచ్చిన కొన్ని రోజులకే పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు మూడు రూపాయలు పెంచడం, వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 1100కు చేర్చడం దేశ ప్రజలను నిలువునా మోసం చేయడమేనని మండిపడ్డారు. ఈ ధరల పెరుగుదల వల్ల సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని పెనుభారం పడిందని, నిత్యావసరాలు కొనలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వలు, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కేశవులు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు భూషిపాక లింగమయ్య, గ్రామశాఖ కార్యదర్శులు రాగం వెంకటేశ్వర్లు (గోనకొల్), వంకేశ్వరం చక్రి (తవక్లాపూర్), భూషిపాక గోవర్ధన్, కామెపల్లి ప్రవీణ్, నూనె నాగరాజు, భూషిపాక గంగయ్య, వేముల లింగస్వామి, విభూది లక్ష్మయ్య, గోవు వెంకటయ్య, నూనె నిరంజన్, ఎడ్ల శ్రీను, కాంపల్లి లింగయ్య, విభూది కంటప్ప, విభూది నిరంజన్, ఆర్కపల్లి దేవయ్య, కళ్లెం అగ్గిరాములు, వేముల కుమార్, గాజుల శ్రీను, తాటికొండ దామోదర్ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# భూనిర్వాసితులకు ఆర్అండ్ఆర్ నిధులు విడుదల చేయాలి

### సీఎస్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణంతో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ (రీహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) ప్యాకేజీ నిధులను తక్షణమే విడుదల చేయాలని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావును కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎస్‌ను కలిసి భూనిర్వాసితుల సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని అనేక గ్రామాలకు చెందిన రైతులు, కుటుంబాలు తమ సాగుభూములను ప్రాజెక్టు కోసం అప్పగించగా, ప్రభుత్వం ప్రకటించిన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ నిధులు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందలేదని ఎమ్మెల్యే సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. భూములు కోల్పోయిన కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, పునరావాస చర్యలు ఆలస్యం కావడంతో జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని వివరించారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సహకరించిన భూనిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెండింగ్ బిల్లులు, పరిహారం



చెల్లింపులు త్వరగా విడుదల చేయాలని, ప్యాకేజీ అమలులో ఉన్న పరిపాలనా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎస్‌ను కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణరావు సమస్యపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. సంబంధిత శాఖ అధికారులతో సమీక్షించి త్వరితగతిన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలు చాలా కాలంగా ఆర్అండ్ఆర్ నిధుల కోసం ఎదురుచూస్తుండగా, ఎమ్మెల్యే స్వయంగా సీఎస్‌ను కలిసి సమస్యను ప్రస్తావించడం భూనిర్వాసితుల్లో కొత్త ఆశలు రేకెత్తించింది

## మానవులను రవాణా చేసినా ప్రోత్సహించిన కఠిన శిక్షలు

**భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలోభువనగిరి పట్టణ కేంద్రంలోని తాతనగర్ స్కీడ్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శనివారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఎచ్ ఆర్ జి కమ్యూనిటీ సభ్యులు, ఇతరులకు మానవ అక్రమ రవాణ సంబంధిత చట్టాలు, తీసుకోవాల్సిన చర్యలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ఎస్. సాయిశ్రీనివాస్, ఎన్. రాజశేఖర్ లు మానవ అక్రమ రవాణ తీవ్రమైన నేరమని, లైంగిక దోపిడి కోసం, వెట్టి చాకిరి కోసం, చిన్నపిల్లలతో బిక్షాటన మొదలగు వాటిపై అక్రమంగా మనుషులను రవాణ చేసినా, ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలకు తీవ్ర శిక్షలకు గురిఅవుతారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దీనికై జాతీయ



న్యాయ సేవ అధికార సంస్థ ఒక పథకాన్ని రూపొందించిందని, ఈ పథకంతో బాధితులకు న్యాయ సహాయం అందచేస్తున్నట్లు తెలిపారు. స్కీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.నాగరాజు మాట్లాడుతూ సంఘంలో బాధితులను గుర్తించి వారికోసం తమ స్కీడ్ స్వచ్ఛంద సంస్థ మానవతా దృక్పథంతో అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ సేవలు అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఐ. వి ఎయిడ్స్ జిల్లా ప్రోగ్రాం అధికారి డా. వంశీ కృష్ణ, సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ భాను కుమార్ , ప్రాజెక్ట్ సెంట్రల్ కోఆర్డినేటర్ మిథున్, ఆర్గనైజర్ వెంకటేష్, కమ్యూనిటీ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు

# విద్యార్థులు చదువుతోపాటు చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలి

**జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్**





**నల్గొండ టౌన్ మే 16, ప్రభాత వార్త:**

విద్యార్థులు చదువుతో పాటు, కలలు, చేతివృత్తుల పట్ల అభిరుచి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల ను పురస్కరించుకొని శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్, క్రాఫ్ట్, కల్చర్ పై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, విద్యకు సంబంధించి అనేక పథకాలను తీసుకు వస్తున్నదని, విద్యార్థులకు యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు, డైట్ చార్జీలు, మెనూను పెంచడం జరిగిందని, అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు కామన్ మేనూను తీసుకురావచ్చి విద్యార్థుల పౌష్టికాహారాన్ని పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరించి నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక ఇటీవల ప్రభుత్వం కొత్త పథకాలను ప్రకటించిందని, వచ్చే విద్యా సంవత్సరం జూన్ లో ప్రారంభమైన తర్వాత పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నట్లు ప్రకటించిందని చెప్పారు. అంతేకాక ప్రతి నియోజకవర్గంలో ఒకే చోట 2500 మంది విద్యార్థులు చదువుకునే విధంగా 200 కోట్ల రూపాయలు వెచ్చించి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని, ఈ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థులు చదువుకోవచ్చని, చదువుతోపాటు, క్రీడలు, ఇతర అన్ని రకాల నైపుణ్యాలు అభివృద్ధి పరుచుకునేందుకు ఈ స్కూళ్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లలను తీర్చిదిద్దడంలో తల్లులకు పట్టుదల ఎక్కువగా ఉంటుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులను పాఠశాలలకు తీసుకువెళ్లే ముందు తల్లిదండ్రులతో పాటు, పిల్లలు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అలాగే పాఠశాల యాజమాన్యాలు స్కూల్ జోన్లను ఏర్పాటు చేసి రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రాష్ట్రప్రభుత్వం రోడ్డు భద్రతపై అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై పిల్లలకు అలవాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. నల్గొండ జిల్లాలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఉందని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా జిల్లాకు సంబంధించిన విద్యార్థులు వివిధ రకాల హోదాలలో ఉండటం గమనించాలని, ఈ గొప్పతనం తల్లులకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, జిల్లా సైన్స్ అధికారి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు, తదితరులున్నారు




## జస్టిస్ చంద్రయ్య మృతి న్యాయవ్యవస్థకు తీరని లోటు

**భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త**



మాజీ న్యాయమూర్తి.. తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ( హెచ్ఆర్సీ ) తొలి చైర్మన్ డాక్టర్ జస్టిస్ గుండ చంద్రయ్య మృతి న్యాయవ్యవస్థకు తీరని లోటు అని ఆల్ ఇండియా లాయర్స్ నయూనియన్ ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. న్యాయమూర్తిగా అనేక న్యాయ సేవలు ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉపయోగపడే న్యా యపరమైన తీర్పులు అనేకం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఆయన మృతి పట్ల పలువురు న్యాయమూర్తులు,ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం మహాప్రస్థానం లో అంత్యక్రియలు జరుగుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ లు జిల్లా అధ్యక్షుడు బోల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడక మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శులు శ్రీహరి, సీసా శ్రీనివాస్,బొడ్డు కిషన్, పిడుగు ఐలయ్య, జిట్టా భాస్కర్ రెడ్డి, ఎండి హమీద్ తదితరులు పాల్గొన్నారు

## గేదెల దొంగలు ముగ్గురు అరెస్ట్,

### రిమాండ్ పది గేదలు, ఒక దూడే, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం

**భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త**




భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన గొర్ల సత్తయ్య గేదెను గుర్తుతెలియని దొంగలు దొంగిలించారనే ఫిర్యాదు మేరకు ఈనెల 12న భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న తరుణంలో గజ్వేల్ లో దొంగలించిన బర్లను అమ్ముటకు ప్రయత్నిస్తున్నారని సమాచారంతో రంగంలోకి దిగిన రూరల్ పోలీసులు గజ్వేల్ వెళ్ళి వారిని అరెస్టు విచారించగా షేక్ మహబూబ్ (27)తండ్రి నన్నేసాబ్, భువనగిరి మండలం తాజ్‌పూర్ గ్రామానికి చెందిన పోతిరెడ్డి మల్లారెడ్డి(23) తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపురం గ్రామానికి చెందిన ధరావత్ హట్టు(54) తండ్రి జగన్ కర్కపట్ల లోని ఒక ప్రైవేటు కంపనిలో పని చేస్తూన్న మహబూబ్ తో అదే కంపెనీ లో పని చేస్తున్న పోతిరెడ్డి మల్లారెడ్డి తో పరిచయం పెంచుకొని, వీరిద్ధరు కలిసి బర్ల దొంగతనం చేయాలని నిర్ణయించుకొని, దొంగిలించిన గేదెలను నాగాయపల్లి తాండకు చెందిన బర్ల వ్యాపారి ధరావత్ హట్టు కి అమ్మాలని ఒప్పందం కుదుర్చుకొని వరుస దొంగతనాలు చేస్తు కేవలం సాగిస్తున్నట్లు అంగీకరించడంతో పోలీసులు వారి వద్ద పది గేదలు, ఒక దూడతో పాటు మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని వారిని శనివారం రిమాండ్ కు తరలించినట్లు భువనగిరి సబ్ డివిజన్ డిఎస్పి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్వెస్టిగేషన్ చేసి కేసును చేదించిన పోలీసులను అభినందించారు




# ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

**ఎమ్మెల్యే బిఎల్ఆర్.**

**మిర్యాలగూడ, మే 16. ప్రభాతవార్త:.**

ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో ప్రభుత్వ విద్యాని ప్రోత్సహించి పటిష్ట పరచడంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతంతో పాటు వాటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బిఎల్ ఆర్ ) అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలను పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి నాబార్డ్ సివిల్ వర్క్ కింద మంజూరైన 61 లక్షల రూపాయలతో నిర్మించనున్న ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు చేపడుతున్న అనేక కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతుల కల్పనతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సామాజిక సేవా దృక్పథంతో ప్రజాభాగస్వామ్యంతో విస్తృత ప్రచారం చేయాలన్నారు.



అనంతరం ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సమీకృత యంగ్ ఇండియా పాఠశాలలో పాటు తెలంగాణా పబ్లిక్ స్కూల్స్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి. ఈ శైలజ, ఏం ఈ ఓ ధర్మా నాయక్, సర్పంచులు సుజాత సురేష్, ఇంద్రపల్లి కుమారి, పాఠశాల ప్రత్యేకాధికారి జి. పార్వతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బసవయ్య గౌడ్, నాయకులు ఇంద్రపల్లి శ్రీనివాస్ తదితరులు న్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధికరణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త**

పట్టణ అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డి శనివారం స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఎమ్మెల్యే స్వయంగా పర్యటించి రోడ్డు విస్తరణ, పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ లపై వారికి కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీ ఎల్ ఆర్ మాట్లాడుతూ రోడ్డుకిరువైపులా ఫుట్‌పాత్‌లపై కస్టమర్లు వాహనాలు నిలపకుండా చూడాల్సిన బాధ్యత వ్యాపారస్తులదేనన్నారు. కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు ఉంచేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సాగర్ రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలన్నారు. వాహనదారుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని, అవసరమైనచోట యూ టర్న్ లు ఏర్పాటు చేస్తామన్న ఎమ్మెల్యే, ట్రాఫిక్ ఫ్రీ సిటీ గా తీర్చిదిద్దేందుకు ప్రజలు, వ్యాపారుల సహకారం కోరారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుధా బాలు, వైస్ చైర్మన్ శిరీష నవీన్, కమిషనర్ శ్రీనివాస్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, సిఐ జెట్టి సోమ నరసయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు దైద సోంసుందర్, ఆడోతు అశోక్ నాయక్, బంటు శ్రీనివాస్, ఆంగోతు శక్రి నాయక్, అవుట శ్రీనివాస్, ఎస్సైలు రాంబాబు,కృష్ణయ్య, శ్రీకాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి రెక్క శౌరి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**మిర్యాలగూడ, మే 16. ప్రభాతవార్త:.**

నిస్వార్థ ప్రజా నాయకుడు, ప్రజల మనిషి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోడి రెక్క శౌరి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు.అనారోగ్యం తో చికిత్స పొందు తూ శనివారం మృతి చెందిన ఆయన భౌతిక కాయాన్ని ఏం ఎల్ సి కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి సందర్శించి మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా, కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ప్రజా హృదయంలో చెరగని ముద్ర వేసి పార్టీ అభ్యున్నతికి నిరంతరం నిస్వార్థంగా కృషి చేసిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.



మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. వారి వెంట తుంగపాడు సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి, అనిల్, ఆశీర్వాదం, కోటేశ్వరరావు తదితరులున్నారు. అదేవిధంగా పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు కోడిరెక్క శౌరి మృత దేహం పై పూలమాలేసి నివాళులర్పించారు.

## అత్యాచారా నిందితుడు బండి భగీరథను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**తుంగతుర్తి. మే 16. ప్రభాతవార్త**

మైనరు బాలికకు మత్తు పదార్థాలు ఇచ్చి, అత్యాచారం చేసిన బండి సాయి భగీరథును పోక్సో చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం( పి ఓ డబ్ల్యు ) జిల్లా కమిటీ సభ్యురాలు పేర్ల మల్లమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బండి సాయి భగీరథ అనే వ్యక్తి తన అంగ బలం అర్థ బలం ఉపయోగించి సామాన్య బాలికల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన చెందారు. అభం శుభం తెలియని అమ్మాయిలను ట్రాప్ లో పడవేసి, మత్తు పదార్థాలు సేవింపజేసి ఆపై లైంగిక దోపిడీకి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమాల్లో అతడికి రాజకీయ అండదండలు మెండుగా ఉండటంతో అతని అరాచకాలకు హద్దు లేకుండా పోయిందని ఆవేదన చెందారు. అత్యాచారానికి గురికాబడిన బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో కేసులు పెడితే, తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి కేసును తాత్సారం చేస్తూ, నీరు కార్చే ప్రయత్నాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం ఇందుకు బలం చేకూరుస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బండి భగీరథను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అత్యాచార బాధితురాలు మైనర్ బాలికకు న్యాయం జరిగేంతవరకు తమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో జటంగి సునీత, ఉప్పుల లక్ష్మమ్మ, జటంగి మల్లమ్మ, కళ్యాణి, గణిత,మమత, స్వర్ణలత, ఎల్లమ్మ, రాములమ్మ, ముత్తమ్మ, దూబని జానమ్మ తదితరులు పాల్గొన్నారు




# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**తుంగతుర్తి. మే 16. ప్రభాతవాప్త రియా**

ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది మానవత్వంతో ఆదరిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రతి వైద్య సిబ్బంది బాధ్యత అని తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొని మాట్లాడుతూ వైద్య సేవల కోసం వచ్చే రోగులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సలహాలు సూచనలను వారికి వివరించాలని తెలిపారు. రోగుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచాలని వారి యొక్క మానవ విలువలకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. వైద్య సేవలు అందించే సమయంలో ఎవరైనా విధులకు ఆటంకం కలిగిస్తే చట్టాలు ఉన్నాయి అని వైద్య సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. అంతకుముందు ఆస్పత్రిలోని ఓపి రిజిస్టర్ పరిశీలించి, గదులను కలియ తిరుగుతూ మందులు, పరీక్ష ల్యాబ్ ను పరిశీలించి స్వయంగా రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనేపర్తి జ్ఞాన సుందర్, తుంగతుర్తి ఇన్చార్జి సీఐ నాగేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్, న్యాయవాదులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకై కమిటీని వేయడం హర్షనీయం..

**నూతనకల్...మే 16 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుకై ప్రత్యేక కమిటీని వేయడం హర్షణీయమని మండల ఉద్యమకారులు అన్నారు. శని వారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ కోసం తమ పోరాటాన్ని కొనసాగిస్తూ అమరవీరులైన కుటుంబాలకు, ఎన్నో కష్ట నష్టాలు భరించి ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లి వచ్చినాసరే తెలంగాణ కోసం తమ ఉద్యమాన్ని కొనసాగించిన వేలాదిమంది ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడానికి ఈ నిర్ణయం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యమకారులకు,అమరవీరుల కుటుంబాలకు సముచిత న్యాయం,గౌరవం,సంక్షేమం అందుతుందనే పూర్తి నమ్మకం తమకు ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన ఉద్యమకారులలో కట్ట మల్లారెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి, గడ్డం యాదగిరి,మద్దెల సురేందర్,భీమిడి మాధవరెడ్డి, సాబాది అశోక్,ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ పరీక్షలో స్టేట్ 4వ ర్యాంక్

**తుంగతుర్తి, మే 16.ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ 4వ తరగతి ప్రవేశ పరీక్షలో మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన జాజు గళ్ళ శ్రీనివాస్ కుమార్తె ఆద్య రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ సాధించి హకీంపేటలోని క్రీడా పాఠశాలకు ఎంపికైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో చదువుకుంటున్న ఆద్య, చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిచి ఈ ఘనత సాధించింది. వేలాది మంది విద్యార్థులు పోటీ పడిన పరీక్షలో రాష్ట్రంలోనే టాప్4లో నిలవడంతో ఉపాధ్యాయులు,గ్రామస్థులు, బంధువులు, హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారిని అభినందించారు

# కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిలబడి సిపిఐ నిరసన

పెట్రో ధరలు నిరసిస్తూ సిపిఐ వినూత్న నిరసన

**నేరేడుచర్ల మే 16 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరల పెంపుకు నిరసనగా నేరేడుచర్ల లో శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు కళ్లకు గంతలు పట్టుకొని మోకాళ్ళ పై నిలబడి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు మాట్లాడుతూ దేశంలో సరిపడా పెట్రోల్ నిల్వలు ఉన్నాయని పెట్రోల్ ఉత్పత్తుల ధరలు పెరిగే సమస్య లేదని ఐదు రాష్ట్రాల ఎన్నికల ముందు మోడీ షా ద్వయం ప్రకటించి ఇప్పుడు ఎందుకు పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు, పెట్రోలియం ఉత్పత్తుల ధరల వల్ల రవాణా చార్జీ లు పెరిగి నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులపై ఆ భారం పడి విలవిలలాడతారని ఆందోళన వ్యక్తం చేశారు, నరేంద్ర మోడీఅధికారంలోకి వచ్చినప్పటి నుండిరైతులను, వ్యవసాయ




కార్మికులను,పారిశ్రామిక కార్మికులను బాధలుపడుతున్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి మండల ఏఐటీయూసీ అధ్యక్షుడు ఊదర వెంకన్న బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ఆర్ గురున్నాథలు పాల్గొన్నారు

# ముసొడ్డు తండా రహదారిని యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలి

## గిరిజనులతో రాపోలు నవీన్ నిరసన



**నేరేడుచర్ల మే 16 ప్రభాతవార్త** మండలంలోని ముసి ఒడ్డు తండా రహదారికి కంకర వేసి తారు వేయడంలో సంవత్సరాల తరబడి జాప్యం చేయడంతో గిరిజనులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని యుద్ధ ప్రాతి పదికన ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు, ఆయన శనివారం నేరేడుచర్ల మండలంలోని మూసిఒడ్డు తండా రోడ్డు అసంపూర్తి నిర్మాణాన్ని నిరసిస్తూ గిరిజనులతో కలిసి నిరసన ప్రదర్శన చేసిన సందర్భంగా మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం రోడ్డు వేస్తామని ఉన్న రోడ్డును తవ్వి కంకర పరచి వదిలివేశారని ఈ ప్రాంత గిరిజనులు ఆ రోడ్డుపై నరక యాతన అనుభవిస్తున్నారని ఈ రోడ్డు ఎందుకు పూర్తి చేయలేదని ఆయన ప్రశ్నించారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఎడాపెడా శంకుస్థాపనలు చేయడం నిధులు లేక డీలా పడిపోవడం సరికాదని అనేక మంది కాంట్రాక్టర్లు గత రెండున్నర సంవత్సరాలుగా బిల్లులు రాక గట్టిగా అడిగే ధైర్యం లేక తీవ్ర మనోవేదన చెందుతున్నారని ఆరోపించారు, వెంటనే ఉన్నతాధికారులు మంత్రి చూపించేసుకొని ఈ రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమం లో మూసిఒడ్డు తండా ప్రజలు దేవులాల్ శివనాయక్ కిషన్ పద్మ శారద సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు

# అటెండెన్స్ జిల్లా అగ్రస్థానం పొందిన ఉపాధ్యాయుడు రంగారావుకు ఘన సత్కారం

**మేళ్ళచెరువు మే 16 ప్రభాతవార్త:**



మండలములోని రామాపురం గ్రామములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్న గంధం రంగారావు 202526 విద్యాసంవత్సరములో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖవారి ఉపాధ్యాయుల అటెండెన్స్ హాజరు శాతములో వేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (యఫ్.ఆర్.యస్.) లో 91.94 అటెండెన్స్ పొంది జిల్లా టాపర్గా జిల్లాలో అగ్రస్థానం దక్కించుకున్న సంధర్భముగా మరియు మండలములోని అందరి ఉపాధ్యాయులకన్నా అటెండెన్స్ అగ్రస్థానం పొందిన సందర్భముగా శనివారం పాఠశాలలో విద్యా వారోత్సవాల కార్యక్రమాలలో రంగారావును ఘనంగా సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రధానో పాధ్యాయులు భూక్యా రాములునాయక్, ఉపాధ్యాయులు, పిన్ని మధు, హనుమంతరావు, రహినాబేగం, భాస్కరరావు, నాగేశ్వరరావు, మధనమోహనగుప్త, చంద్రశేఖర్, ఉపేంధర్, కొట్టె రవీంధ్రరావు, గ్రామపెద్దలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రద్ధచూపాలి

**మేళ్ళచెరువు మే 16 ప్రభాతవార్త:**

మండలములోని అన్ని గ్రామాలలోగల ప్రభుత్వ పాఠశాలలో శనివారం జరిగిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సాంస్కృతిక చిత్రలేఖనం, హస్తకళలు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల నిర్వహణ కార్యక్రమాలలో మండల విద్యాధికారి షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామాలలోని, పట్టాణాలలోని ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణపట్ల శ్రద్ధచూపాలని రాబోయే బావితరాలవారికి మంచి పర్యావరణం అందించాలని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, శ్రద్ధగా చెట్లను పెంచాలని కోరారు. భారీస్థాయిలో చెట్లను వెంచడం వలన మంచి పర్యావరణం లభిస్తుందని సకాలంలో సరిఅయిన వర్షాలు కురుస్తాయని, పర్యావరణ పరిరక్షణద్వారా మంచిఆరోగ్యములు లభిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శని దేవునికి నవగ్రహాలకు శాస్త్రోక్తంగా అర్చనలు, అభిషేకములు, హోమములు

**మేళ్ళచెరువు మే 16 ప్రభాతవార్త:**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి, శ్రీగోదాభూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి దేవాలయలలో మండలములోని అన్ని గ్రామాలలో వివిధ దేవాలయాలలో శనివారం శనైచ్చర జయంతి, అమావాస్య సంధర్భముగా శనైశ్చర స్వామివారికి తైలాభిషేకములు, శాంతి పూజలు, వివిధ అర్చనలు, ఆరాధనలు, నవగ్రహాలకు, అష్టదిక్పాలకు లకు, వివిధ పూజలు, హోమములు, గోమాతకు ప్రత్యేకపూజలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాదవితరణలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఈ సంధర్భముగా వేద పండితులు కొంకపాక విష్ణువర్ధనశర్మ మాట్లాడుతూ శనిదేవుడంటే ప్రజలంతా భయపడతారని, వాస్తవంగా శనిదేవుడు శనైశ్చ్వరస్వామి తన భక్తులకు మేలు చేస్తాడని ప్రతి ఒక్కరూ శని దేవున్ని భక్తితో పూజించాలని, ఆరాధించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయ శర్మ, బాణుకిరణ్ శర్మ, సాయిమహేశ్ శర్మ, నరగిరినాధుని నరసింహా చార్యులు, రంగబట్టరాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమా చార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలతో పేదల జీవితాలపై మోయలేని భారం

**హుజూర్ నగర్ టౌన్, మే 16, ప్రభాతవార్త :** దేశంలో నిత్యావసర వస్తువులతో పాటు అన్ని ధరల మోతతో పేదల పై మోయలేని ఆర్థిక భారం పెరి గిందని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంక టేశ్వర్లు అన్నారు. శనివారం సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహించి వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజల ప్రయోజనా లను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సామాన్యుల, కార్మికుల జీవితాల్లో కష్టాలు, సమస్యలు మొదలయ్యా యి అన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేలకోట్ల రూపాయలు రాయితీలు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం , పేదలకు సంబంధించి నిత్యవసరాలైన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం దారుణం అన్నారు. పెంచిన గ్యాస్ ఇంధన ధరలను వెంటనే తగ్గించా లన్నారు. కేంద్ర ప్రభుత్వం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవ ర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్ కొప్పో జు సూర్యనారాయణ సోమగాని కృష్ణ,యల్లావుల రమేష్, చేన్నగాని సైదులు,ఇందిరాల వెంకటేశ్వర్లు జడ వెంకన్న,యల్లావుల శివ, అమరవరపు పున్నయ్య, బత్తిని మల్లయ్య, వీరయ్య, కొట్టు మోహన్ రావు,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొ న్నారు.






# శని అమావాస్య అన్నదానానికి అద్భుత స్పందన

నేరేడుచర్ల మే 16 ప్రభాతవార్త



నేరేడుచర్లలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సేవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శని అమావాస్య అన్నదనానికి అద్భుత స్పందన లభించింది, సుమారు 700 మంది కి అన్నదానం చేశారు,దాతల సహకారంతో గత 19 నెలలుగా నిర్వహిస్తున్న అమావాస్య అన్నదానం పేదలఆకలితీస్తూ ఉపయోగపడుతుంది, ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, ఉటుకూరి నటరాజ్, కొత్త లక్ష్మణ్ ,కందిబండ శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి అంజయ్య,గుండా సత్యనారాయణ, జగినిసురేష్ ,తడకమల్ల పరమేశం, కట్టమూరి మధు ,రాచకొండ రవి, తాలూరు శ్రీనివాస్ ,జూలూరు అశోక్, చందాకిషన్,మాశెట్టిసైయిదయ్య, పాల్వాయి గోపాలకృష్ణ ,మా శెట్టి మోహన్ ,నీల రామమూర్తి , గరిణె వాసు ,కామెశ్వరావు,కందిబండ రవితదితరులు పాల్గొన్నారు

# సి బి ఎస్ సి లో సత్తా చాటిన సాన్వీరెడ్డి

## అభినందించిన సీఎం, డిప్యూటీ సీఎం



**నేరేడుచర్ల, మే 16 ప్రభాతవార్త** నేరేడుచర్ల పట్టణానికి చెందిన కట్టా వెంకటరెడ్డి విజయలక్ష్మి ల మనమరాలు సాన్వి రెడ్డి సి బి ఎస్ సి పదవ తరగతి ఫలితాల్లో స్టేట్ టాపర్గా సాధించింది, స్టేట్ టాపర్గా ప్రతిభ ఘనపరిచినబీరవోలు సాన్విరెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కులు అభినందించారు , హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కులు శాన్విరెడ్డిని శాలువతో సత్కరించి అభినందించారు. రానున్న రోజులో మరిన్ని విజయాలు సాధించాలనిచిన్నారిని ఆశీర్వ దించారు. ఈకార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఉమ్మడి జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి, విద్యార్థి తల్లిదండ్రులు బీరవోలు విక్రమ్ రెడ్డిలు ఉన్నారు.

# యువజన వారోత్సవాలు విజయవంతం చేయాలి

**రాజాపేట మే 16 ప్రభాతవార్త**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాజాపేట మండలంలో సోమవారం నుండి 18వ తేదీ నుండి 23 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ కార్యక్రమంలో రాజపేట మండల ప్రతినిధులందరూ పాల్గొనాలని, విజయవంతం చేయాలని ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇన్నారెడ్డి కోరారు. శనివారం సాయంత్రం జిల్లా యువజన క్రీడల శాఖ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక యువజన వారోత్సవాలను వివరాలను ఆయన తెలిపారు. మొదటిరోజు 18వ, తేదీ మారథన్, ఫిజికల్ లీటరసీ, 19 వ, తేదీ కేర్ర్, నైపుణ్యత దినోత్సవం, మూడవరోజు 20వ, తేదీ యువ నాయకత్వ సదస్సు, నాలుగవ రోజు 21వ, ఐదవ రోజు 22వ, తేదీ సేవారంగంలో సదస్సు, ఆరవ రోజు 23వ తేదీ ఉద్యోగ సాధన, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని చిన్నారెడ్డి కోరారు. 18వ, తేదీ తేదీ క్రీడా దినోత్సవం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మండల సర్పంచ్



లు ఉప సర్పంచ్ లు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లకు, మండలంలోని ప్రజా నాయకులకు, పత్రికా విలేకరులు అన్ని గ్రామాల పౌరులకు విద్యార్థులకు క్రీడాకారులకు అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులకు మండలము లోని మండల ప్రజా పరిషత్ మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బందికి అన్ని గ్రామాల పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమముగా 18 వ, తేదీ సోమవారం రాజాపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మండల ప్రజాపరిషత్ కార్యాలయం రాజాపేట వరకు ఉదయం 6:30 గంటలకు మార్థాన్ అనగా కలిసి రన్నింగ్ చేయాలని కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు జారీ ప్రకారం అందరూ కూడా సహకరించి సోమవారం ఉదయం 6:30 గంటలకు రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత దగ్గర కు చేరుకోవాలని ఇన్నారెడ్డి కోరారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గుర్తించి రాజాపేట మండలం తరపున విజయవంతం చేయాలని ఆయన కోరారు..... ఇన్చార్జి ఎంపీడీవో గా అల్లం ఇన్నారెడ్డి.: రాజపేట ఎంపీడీవోగా అల్లం ఇన్నారెడ్డి ఇంచార్జి బాధ్యతలు స్వీకరించారు. జెడ్పి సీఈవో శోభారాణి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఐదు రోజుల పాటు కొనసాగనన్నట్లు తెలిపారు. ఎంపీడీవో గా కొనసాగుతున్న నాగవేణి శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా సూపరిండెంట్ అయిన అల్లం ఇన్నారెడ్డికి ఇన్చార్జి ఎంపీడీవో బాధ్యతలను అప్పగిస్తున్నారు.

# గ్రామాన్ని జల్లెడ పడుతున్న సర్పంచ్ కర్రె వెంకటేశం బృందం...

**రాజాపేట, మే 16 ప్రభాతవా**

గడపగడపకు వెళ్లి ప్రజల బాగోగులు తెలుసుకోవడం, కోతులు కుక్కల బెడద నుండి రైతులు ప్రజలను కాపాడేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయడం, మేనిఫెస్టో లోని అంశాలు నెరవేర్చేందుకు అడుగులు ముందుకు వేయడం, మేమున్నామంటూ భరోసా ఇస్తూ అనేక అంశాలపై ప్రజలతో పాలుపంచుకుంటున్న రాజపేట మండలం రేణిగుంట గ్రామ సర్పంచ్ కర్రె వెంకటేశం పాలకవర్గం జిల్లాస్థాయిలో ఆదర్శంగా నిలిచింది. తనదైన శైలిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ మరెన్నో కార్యక్రమాలను గ్రామంలో చేపట్టనున్నట్లు రేనికుంట పాలకవర్గం స్పష్టం చేసింది. రాజాపేట మండలం పోరాటాల గడ్డ రేణికుంట గ్రామంలో సర్పంచ్ కర్రె వెంకటేశం పాలకవర్గం గెలిచిన మరుసటి రోజు నుండి సమస్యల పరిష్కారంలో ప్రజలలో కలిసి కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రభుత్వం సూచనలను ఆచరిస్తూ, మరిన్ని కొత్త కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని పార్టీల నాయకుల ఆధారాభిమానాలను పొందుతున్నారు. 27 అంశాలతో కూడిన ప్రత్యేక చార్ట్ ను సిద్ధం చేసి ఇంటింటికి పాలకవర్గం వెళ్లి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. సుమారు 500 ఇండ్లు ఉన్న



గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఉపసర్పంచి వార్డు సభ్యులతో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడిన పాలకవర్గం గ్రామస్తులు తెలిపిన వివరాలను నమోదు చేసుకుంటున్నారు. అందుకు అనుకూలంగా స్పందిస్తూ వారికి సమాధానం చెబుతున్నారు. ప్రజలకు కనీస అవసరాలు అయిన నీరు, వీధి దీపాలు, పారిశుద్ధం తో పాటు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయంపై ఆరా తీశారు. వారికి అవసరమయ్యే సహాయాన్ని కూడా అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా గ్రామ పాలకవర్గం ప్రత్యేక గ్రూప్ గా ఏర్పడి ఫోన్లో చర్చించుకోవడం మరో విశేషం. 100 మంది ప్రత్యేక బృందంగా ఏర్పడి రక్తదానం చేయాలని కోరడంతో ఇంటింటికి రక్తదానం చేసేందుకు పాలకవర్గం ప్రత్యేక కృషి చేస్తుంది. గ్రామంలో సుమారు 2,200 మంది పైగా జనాభా ఉండగా 1800 ఓటర్లు ఉన్నారు. ఎన్నికల ముందు కర్రే వెంకటేశం విడుదల చేసిన మేనిఫెస్టో లోని అంశాలను ఒకొక్కటిగా అమలు చేస్తూ ముందుకు అడుగులు వేస్తున్నాడు. ఆడపిల్ల పుడితే 5000 నగదు డిపాజిట్ చేసే కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతుంది. గ్రామంలో రెవెన్యూ పరిసరాల్లోని సుమారు 700 కోట్లను ప్రత్యేక బృందంతో అదుపులోకి తీసుకొని మెదక్ ఫారెస్ట్ ఏరియాలో వదలుపెట్టి వస్తున్నారు. సుమారు 100 కుక్కలను బంధించి దూరప్రాంతాల్లో వదిలిపెట్టి వచ్చేలా ప్రత్యేక బృందంతో చర్యలు తీసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కారం కోసం పాలకవర్గం సహకారంతో సర్పంచ్ కర్ర వెంకటేశం ముందుకెళ్లడం మరో ప్రత్యేకత. అంతేకాకుండా మరిన్ని కార్యక్రమాలను అమలు చేసేందుకు సర్పంచ్ బృందం కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా అధికార బృందం రేనికుంట పై ప్రత్యేక దృష్టి సారించింది. సర్పంచి బృందం చేస్తున్న కార్యక్రమాలను తెలుసుకొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అభినందిస్తున్నారు. ఇలాంటి సర్పంచ్ పాలకవర్గానికి ప్రత్యేక నిధులు అందిస్తే తీసుకున్న నిర్ణయాలు తొందరగా అమలయ్యే అవకాశాలుంటాయి. ప్రత్యేక నిధులు కేటాయించి రేణిగుంట పాలకవర్గానికి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

# కేశవరావు నియామకం హాస్యాస్పదం

**: కపిలవాయి దిలీప్ కుమార్**

**ఆలేరు, మే 16 (ప్రభాతవార్త):**

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి కే. కేశవరావును ఛైర్మన్‌గా నియమించడం హాస్యాస్పదమని రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణం రహదారి బాంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కే. కేశవరావు దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అనుచరుడిగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉన్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయన కుమార్తెకు మేయర్ పదవి ఇవ్వడం పెద్ద తప్పిదమైతే, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమించడం కూడా అభ్యంతరకరమని విమర్శించారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలు ఇప్పటికీ పరామర్శ కోసం ఎదురు చూస్తున్న సమయంలో ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమన్నారు.

అలాగే జూన్ 27న వరంగల్‌లోని కేఐటీఎస్ కళాశాలలో రాష్ట్రీయ లోక్ దళ్ ఆధ్వర్యంలో రోజ్‌గార్ స్కిల్ అండ్ లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర యువజన అధ్యక్షులు రాజ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అదే రోజు "లక్ష్యం కోసం లక్ష సైన్యం" పేరుతో రిటైర్డ్ ఆర్మీ అధికారుల ఆధ్వర్యంలో లక్ష మంది యువత నియామక కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అవినీతి రహిత సమాజ నిర్మాణం, ఆరోగ్యకరమైన రాజకీయాలలో యువత భాగస్వామ్యం పెంపొందించడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సమావేశం లో యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గౌర బీరప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విక్రమ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.




## మదర్ డెయిరీ కి పూర్వ వైభవం తీసుకొద్దాం

**రాజాపేట మే 16 ప్రభాతవా**



డైరీ రంగంలో విప్లవత్మకమైన మార్పులు తీసుకొచ్చి క్షీర విప్లవం వైపు అడుగులు వేసుకుంటూ మదర్ డైరీ కి పూర్వైవం తీసుకొద్దామని డైరీ డైరెక్టర్లు సందిల భాస్కర్ గౌడ్, గొల్లపల్లి రాంరెడ్డి లు అన్నారు. శుక్రవారం రాజాపేట లో పాలశీతలీకరణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమమే మదర్ డైరీ లక్ష్యమని తెలిపారు మూడు నెలలకు సంబంధించిన ఆరు బిల్లులను రైతులకు అందజేశారు. ప్రైవేట్ డైరీ లను నమ్మి మోసపోవద్దని అన్నారు. సరైన పోషణతో అధిక పాల దిగుబడిని సాధించి మదర్ డైరీ అభివృద్ధికి బాటలు వేయాలని పేర్కొన్నారు. నాణ్యమైన పాలు తీసుకొచ్చి అధిక ధరలను పొందాలని సూచించారు. ఎన్ డి డి బి సహకారంతో డైరీ ని ప్రగతి పథంలో నడిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు సొసైటీ అధ్యక్షులు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు .. అదేవిధంగా మిగతా బాకీ ఉన్న బిల్లులను తొందరలోనే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్లు ఆర్కాల గాల్ రెడ్డి, చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మేనేజర్ మాధవరం శేఖర్, సూపర్వైజర్ దిడ్డిరాములు, వివిధ గ్రామాల చైర్మన్లు .కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ

**రాజాపేట, మే 16 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆర్య వైశ్యులు పెద్దల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఎప్పటిలాగే ప్రతి అమావాస్య రోజు నిర్వహించారు. మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించగా 500 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు ఏడు సంవత్సరాల నుండి నిర్విరామంగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పట్ల పలువురు ప్రశంసలు అందించి అభినందించారు. సేవా కార్యక్రమంలో రాజపేట ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## భూపతి రామయ్య కుటుంబానికి బియ్యం అందజేత

**రాజాపేట మే 16 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బూరుగుపల్లి గ్రామం లో మరణించిన భూపతి రామయ్య కుటుంబానికి ప్రభుత్వ విఫ్ శాసనసభ్యులు అయిలయ్య ఆధ్వర్యంలో బీర్ల ఫౌండేషన్ ద్వారా 50 కిలోల బియ్యం సాయం చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పాల చైర్మన్ నారెడ్డి యాకుబ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జుకంటి వెంకటేష్, సుంకరి రాజ్ కుమార్, చిట్యాల నర్సిములు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుల కమిటీకి స్వాగతం

**ఆలేరు, మే 16 (ప్రభాతవార్త) :**



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉద్యమకారుల కమిటీని స్వాగతిస్తున్నామని ఆలేరు ఉద్యమకారుల వేదిక కన్వీనర్లు మొరిగాడి వెంకటేష్, ఇక్కిరి శ్రీనివాస్, ఆడెపు బాలస్వామి, పిక్క శ్రీనివాస్, పసునూరి వీరేశం, ఎలగందుల సురేష్, కుడికాల భాను ప్రసాద్, ఎలుగల హరికృష్ణ, అరిగే చంద్రశేఖర్, నారా నవీన్ తదితరులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం అధికారికంగా గుర్తించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు, హెల్త్ కార్డు, తెలంగాణ సమరయోధుని గుర్తింపు కార్డు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలి



**తుంగతుర్తి. మే 16. ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం డీజిల్ ,పెట్రోల్ పై లీటరుకు మూడు రూపాయలు పెంచి సామాన్యుల పై పెను భారం మోపిందని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు అన్నారు.. తుంగతుర్తి మండల కేంద్రంలో టిఆర్ఎస్ శ్రేణుల తో కలిసి ఆటోను తాడుతో లాగుతూ మెయిన్ రోడ్డు పై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీతయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ పై లీటరు మూడు రూపాయల వలన నిత్యావసర వస్తువులపై అధిక ధరలు పెరిగి పేద బడుగు బలహీన వర్గాల పై అదనపు భారం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే సామాన్య మధ్యతరగతి కుటుంబాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పెంచిన ధరలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్. మండల నాయకులు మల్యాల రాములు. సోమేష్. గోపగాని శ్రీనివాస్. గుండగానీ లక్ష్మయ్య. మల్లేష్. సింహాద్రి. సర్పంచ్ రమేష్.. మహేష్. కదారి దాసు. ఉప్పల వీరయ్య. యాకూబ్.. రవి. వీరోజీ నాయక్. యాకూబ్. తదితరులు పాల్గొన్నారు

# జనగణన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత రెడ్డి.**

**సూర్యాపేట, మే 16 (ప్రభాత వార్త) :**



సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించి తమ వివరాలను ఎన్యూమరేటర్లకు తెలియజేయాలని మున్సిపల్ కమిషనర్ మరియు సెన్సెస్ ఇంచార్జ్ ఆఫీసర్ సి.హెచ్. హనుమంత రెడ్డి కోరారు.పట్టణంలో జరుగుతున్న జనగణన సర్వే తీరును ఆయన పరిశీలించి సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా జనగణన నిర్వహిస్తున్నామని తెలిపారు.సూర్యాపేట పట్టణంలో జనగణన కోసం 267 మంది ఎన్యూమరేటర్లు, 43 మంది సూపర్వైజర్లు పనిచేస్తున్నారని చెప్పారు. వీరందరూ పట్టణంలోని 48 వార్డుల్లో విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.జనగణనలో భాగంగా భవనాలు, కుటుంబాలు, ఆస్తుల వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సరైన సమాచారం అందించి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీలింగ్ అసిస్టెంట్ గోపారపు రాజు, సూపర్వైజర్లు సుధీర్ రెడ్డి, శ్రీనివాస్, ఎన్యూమరేటర్లు దేవి, రెడ్డి ఉమా పాల్గొన్నారు.

# గిరిజన మహా ధర్నాను విజయవంతం చేయాలి

**లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్.**

**సూర్యాపేట, మే 16 (ప్రభాత వార్త)**



: హైదరాబాద్‌లో నిర్వహించనున్న గిరిజన మహా ధర్నాను విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య రాజు నాయక్ పిలుపునిచ్చారు.శనివారం జిల్లా కేంద్రంలో చలో ఇందిరా పార్క్ గిరిజన మహా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగమైన చేవెళ్ల డిక్లరేషన్‌లో గిరిజనులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గిరిజన తండాల అభివృద్ధి కోసం ప్రతి గ్రామపంచాయతీకి ఏటా రూ.25 లక్షల నిధులు అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కోరారు.అలాగే ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను గిరిజన సంక్షేమ శాఖ ఖాతాలో జమ చేసి, పెండింగ్ నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గిరిజనుల హక్కుల సాధన కోసం లంబాడి హక్కుల పోరాట సమితి అనేక ఉద్యమాలు నిర్వహించిందని, తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయించడంలో సమితి కీలక పాత్ర పోషించిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అంగోతు శ్రీకాంత్ నాయక్, గూగులోతు రమేష్ నాయక్, ధారావత్ శ్రీరామ్ నాయక్, అశోక్ నాయక్, భావిక్ నాయక్, హార్దిక్ నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన మిల్లర్లు బాధ్యత తీసుకోవాలి

**మిల్లుకు వచ్చిన వాహనాల నుండి త్వరితగతిన**

**✓ వరి ధాన్యం దిగుమతి చేయాలి.**

**సూర్యాపేట రూరల్, మే 16 ప్రభాతవార్త**



మిల్లులో వరి ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవాలని జిల్లా ఎస్పీ. కొత్తపల్లి నరసింహా మిల్లర్లను కోరారు. శనివారం సూర్యాపేట రూరర్ పరిధిలో జనగ్మా రోడ్డు లో ఉన్న వజ్ర రైస్ మిల్ నందు వరి ధాన్యం దిగుమతులను ఎస్పీ నర్సింహా సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహా మాట్లాడుతూ,పంట దిగుమతి బాగా వచ్చింది, రైతులు అకాల వర్షాల వల్ల నష్టపోకుండా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వరి ధాన్యాన్ని వాహనాల నుండి త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని మిల్లు యజమానులకు సూచించారు, రైతుల పక్షాన బాధ్యత తీసుకుని వారికి అండగా నిలవాలని కోరారు. మిల్లు యజమానులతో, మిల్లులో పనిచేస్తున్న కార్మికులతో మాట్లాడి ధాన్యం దిగుమతి వివరాలు తెలుసుకున్నారు. వరి ధాన్యాన్ని తరలించడానికి లారీ యజమానులు డ్రైవర్లు సహకరించాలని కోరారు. పండిన పంట వర్షంలో తడవకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని అవసరమైన తార్పాలీన్లు పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్ మిల్లు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

## సూర్యాపేట వార్త



# కామ్రేడ్ మారోజు వీరన్న27వ వర్ధంతి



**తిరుమలగిరి మే 16 ప్రభాతవార్త.**

సామాజిక తెలంగాణ మహాసభ ఎమ్మార్పీఎస్ బీసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో తిరుమలగిరి మండల కేంద్రంలో అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాల సిద్ధాంతక ర్తతెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటాయోధుడు కామ్రేడ్ మారోజు వీరన్న 27వ వర్ధంతి కార్యక్రమాన్ని సామాజిక తెలంగాణ మహాసభ ఎమ్మార్పీఎస్ బీసీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తిరుమలగిరి క్రాస్ రోడ్ లో. నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ భారతదేశంలో కొనసాగుతున్న నిచ్చెన మెట్ల సామాజిక కుల వ్యవస్థ పై తిరుగుబాటు చేసి కుల నిర్మూలన జరగకుండా వర్గ ఐక్యత సాధ్యం కాదని కామ్రేడ్ మారోజు వీరన్న చెప్పాడని ఆయన వివరించారు భారతదేశంలో విప్లవం విజయవంతం కాకపోవడానికి పులే అంబేద్కర్ ఆలోచన విధానం తో ముందుకెళ్లకుండా సాధ్యం కాదని వీరన్న తెలిపారనివారు వివరించారు తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి ఊది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడాలని తెలంగాణలో సబ్బండ వర్గాల కు సామాజిక న్యాయం జరగాలని వీరన్న పోరాడని తెలిపారు వీరన్న విజన్ పసిగట్టిన అగ్రకుల పాలకులు మే 16 1999 కరీంనగర్ జిల్లాలో బూటకపు ఎన్కౌంటర్ లో రాజకీయ హత్య చేశారని తెలిపారు ఆయన మరణించి నేటికి 27సంవత్సరాలు కావస్తుందనివారు తెలిపారు వీరన్న ఆశయం నెరవేరాలంటే దళిత బహుజనులక్యమై రాజ్యాధికార పోరాటంలో ముందుకు వచ్చి కుల వివక్షత అసమానతలు లేని మానవ ప్రపంచాన్ని నిర్మాణం చేసుకున్నప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాలని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కుమారస్వామి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కందుకూరి సోమన్న మాదిగ రజక సంఘం మండల అధ్యక్షుడు పులిమామిడి సోమన్న. కందుకూరి కొండయ్య ఎం సిపిఐ మండల కార్యదర్శి నలుగురి రమేష్ జై భారత్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దుస్సా రామ్మూర్తి యాదగిరి ఎండి రహీం జానీ పాషా తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**సూర్యాపేట రూరల్,మే 17(ప్రభాత వార్త**




ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని హెడ్మాస్టర్ సిహెచ్. రాములు అన్నారు.శనివారం సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి గ్రామంలో ప్రాథమిక పాఠశాల బడి బాట కార్యక్రమంలో భాగంగా కలిసి ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సిహెచ్. రాములు తల్లిదండ్రులను ఉద్దేశించిఅయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందిఅని,నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధన జరుగుతుందని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రెండు జతల యూనిఫామ్స్, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మూడు రోజులు రాగి జావ, మూడు రోజులు గుడ్లు అందించడం జరుగుతుందని, మన ఊరు పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదయ్య, నారాయణ, మహేశ్వరి, సైదులు తదితరులు పాల్గొన్నారు.




# చౌటుప్పల్ లో భారీగా గంజాయి పట్టివేత

చౌటుప్పల్ మే 16 ప్రభాతవార్త



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం హైదరాబాద్ విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై గల పంతంగి టోల్ప్లేట్ వద్ద పోలీసులు ఓ కారులో అక్రమంగా రవాణా చేస్తున్న భారీ గంజాయిని పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు రాచకొండ నార్కోటిక్ పోలీసులు, చౌటుప్పల్ ఎస్సై కే. యాదగిరి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు సంయుక్తంగా పంతంగి టోల్గేట్ వద్ద దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నకిలీ నంబర్ ప్లేట్ గల టీఎస్ 07 జిఎం 4617 (నకిలీ నంబర్ ప్లేట్) గల మహీంద్రా ఎక్స్ యు వి వాహనాన్ని అడ్డుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేసే సమయంలో అందులో ఉన్న నలుగురు వ్యక్తుల్లో ఇద్దరు వ్యక్తులు అక్కడి నుండి పారిపోగా, మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా సుమారు 431 కిలోల గంజాయి స్వాధీనం అయింది. ఇందులో 5 కిలోల చొప్పున 83 ప్యాకెట్లు, 2 కిలోల చొప్పున 8 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో నిందితులు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారని, రాజమండ్రి ప్రాంతంలో రాకేష్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని సేకరించి ఉత్తరప్రదేశ్కు అక్రమంగా తరలిస్తున్నట్లు వెల్లడించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న నిందితుల వివరాలను వెల్లడించారు. సలీమ్(34) లిషాడి గ్రామం, మీరట్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన వద్దన్నారు. అమన్ (22) లిషాడి గ్రామం, మీరట్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన వారు కాగా అమీర్దీన్, ఫిరోజ్ (ఉత్తరప్రదేశ్) పరారీలో ఉన్నారని వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ చౌటుప్పల్ పోలీసులు, రాచకొండ నార్కోటిక్ పోలీసులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించబడింది. కాగా పోలీసులు సమయస్ఫూర్తిని ప్రదర్శించి అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టి వేయడం పట్ల చౌటుప్పల్ డి.ఎస్.పి పటోళ్ల మధు రెడ్డి, సిఐ మన్మధ కుమార్ అభినందనలు తెలిపారు

# వరి ధాన్యం తూకంలో జరిగే దోపిడిని అరికట్టాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

చౌటుప్పల్, మే 16 ప్రభాతవా



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో ధాన్యం కొనుగోలు తూకంలో జరిగే దోపిడీని అరికట్టాలని శనివారం రోజున రైతు సంఘం నాయకులు, రైతులు, ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతులు అష్ట కష్టాలు పడి పండించినటు వంటి పంటను మార్కెట్ కు తీసుకువస్తే రైతులను తూకం వేసేటప్పుడు మోసం చేస్తున్నారన్నారు. రైతులు, ధర్నా నిర్వహించి ధాన్యం జోకే కాంటాలను పట్టుకుని ఒక్క లారీ లోనే 3 క్వింటాళ్ల 70 కిలోల ధాన్యం తూకంలో తేడా వచ్చిందని నిలదీయడం జరిగింది. రైతులు మార్కెట్ యార్డులో నిరసన కార్యక్రమం నిర్వహిస్తే తాసిల్దార్ వీరా బాయ్ ప్రభుత్వ అధికారులు, వచ్చి తూకంలో జరిగే తేడాను సరి చేయడం జరిగింది. ఏ సమయంలో అకాల వర్షాలు వస్తాయో తెలియక, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్న ధాన్యం తరలించడానికి అధికారులు అశ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. మిల్లర్ల సమన్వయంతో ధాన్యాన్ని త్వరగా తరలించే ఏర్పాటు చేయాలని, తూకంలో ఎటువంటి తేడా వచ్చిన అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు చీర్క అలివేలు, బోరం నర్సి రెడ్డి, చీర్కా సంజీవరెడ్డి, బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, పొట్ట శ్రీనివాస్, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

చౌటుప్పల్, మే 16 ప్రభాతవా



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో చౌటుప్పల్ మండల ఆర్య సంఘం ఆధ్వర్యంలోశనివారం అమావాస్య సందర్భంగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచి కంటి భాస్కర్ గుప్తా విచ్చేసి తన చేతుల మీదుగా అన్న ప్రసాదం పంపిణీ చేశారు. అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని అన్నదానం చేసిన మండలం ఆర్య సంఘ సభ్యులనూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, తడకమళ్ళ శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, సూర్యనారాయణ, దాచేపల్లి రాజు, దాచేపల్లి విజయ్, గుండ్ల జనార్దన్, సీతారాములు, నీళ్ల రమేష్, సముద్రాల సూర్యనారాయ, కటికం ప్రశాంత్, శివ సూర్యనారాయణ, శోభన్ బాబు, గజ్జల భాస్కర్, తోటపల్లి సాయి, సింగిడికొండ శీను, దాచేపల్లి సుధాకర్ దితరులు పాల్గొన్నారు

# పెంచిన చమురు ధరలు తగ్గించాలని సిపిఐ రాస్తారోకో

చిట్యాల, మే 16, ప్రభాతవార్త



గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక కనకదుర్గ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ అమెరికా, ఇరాన్ యుద్ధం మూలంగా దేశంలో చమురు ధరలు పెంచమని చెప్పిన నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉత్తరాది ఎన్నికలు అయిపోగానే ధరలు పెంచి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మూడోసారి అధికారంలోకొచ్చిన కేంద్ర ప్రభుత్వం దేశీయంగా చమురు నిక్షేపాలను కనుగొనడంలోనూ వెలికితీయడంలోనూ విఫలం అయ్యిందన్నారు. చమురు ధరలు పెరగడం వల్ల ప్రజలకునిత్యవసర వస్తువుల విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి బోడిగ సైదులు, సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, దేశ గాని బాలరాజు, బొలుగురు లింగయ్య, ఎస్కే షరీఫ్, పసుల దేవేందర్, ఎస్.కె నజీర్, ఏళ్ల రవి జోగు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి జక్కలి రాజు యాదవ్ నియామకం

సంస్థాన్ నారాయణపురం మే 16 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా జక్కలి రాజు యాదవ్ రెండోసారి నియమితులయ్యారు. తనపై న మ్మకంతో మరోసారి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జక్కలి రాజు యాదవ్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాగిస్తున్న అరాచక, మోసపూరిత పాలనకు చరమగీతం పాడతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మునుగోడు గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి తెలంగాణ ప్రజల అభ్యున్నతి కోసం ఒక సైనికుడిలా పనిచేస్తానన్నారు. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల (ఓ.బి.సి) సంక్షేమం కోసం, పేదల హక్కుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అలుపెరగని పోరాటం చేస్తానని చెప్పారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమిస్తూ, నాయకత్వం అప్పగించిన ప్రతి బాధ్యతను క్రమశిక్షణతో నెరవేరుస్తానని రాజు యాదవ్ పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.కాసం వెంకటేశ్వర్లు యాదవ్, డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# అల్లందేవి చెరువు పల్లె దవాఖానకు వైద్యుడిని నియమించాలి

సంస్థాన్ నారాయణపురం మే 16 ప్రభాతవార్త



సంస్థాన్ నారాయణపురం మండలంలోని అల్లందేవిచెరువు గ్రామ పల్లె దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యుడిని నియమించాలని గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ మండల వైద్యాధికారి రవీనాను కోరారు. ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజలు ప్రస్తుతం వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ వివరించారు. గ్రామానికి క్రమం తప్పకుండా వైద్య సేవలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి రవీనా సానుకూలంగా స్పందించి, పై అధికారులతో మాట్లాడి అల్లందేవిచెరువు గ్రామానికి వారానికి కనీసం రెండు సార్లు వైద్యుడిని పంపించి గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ సౌజన్య తెలిపారు

# ప్రతిభావంతులను సత్కరించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర విద్యా వారోత్సవాల్లో భాగంగా పదవ తరగతి 2026 వార్షిక ఫలితాల్లో జిల్లా స్థాయి మొదటి ర్యాంక్ సాధించిన కుంట్ల గూడెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని మైథిలిని, ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన తంగడపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల కు చెందిన మనస్విని, లక్కారం మోడల్ స్కూల్ కు చెందిన గాయత్రి, కేతన ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సత్కరించారు,వారి తల్లిదండ్రులను, ప్రధానోపాధ్యాయులు కుంట్ల గూడెం, తంగడపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలిజబెత్, భార్గవి, లక్కారం మోడల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సరస్వతిలు పాల్గొన్నారు.

# కళలతోనే సంస్కృతి సాంప్రదాయాలకు పరిరక్షణ

నేరేడుచర్ల మే 16 ప్రభాతవార్త



కలలతోనే సంస్కృతి సాంప్రదాయాలకు పరిరక్షణ ఏర్పడుతుందని మండల విద్యాధికారి ఎం బాలు అన్నారు, ఆయన శనివారంప్రజాపాలన ప్రగతి ప్రణాళిక,విద్యా వారోత్సవాలలో భాగంగా స్థానిక పిఎంశ్రీ జిల్లా పరిషత్‌ఉన్నతపాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ఆధ్వర్యంలో నిర్వహించిన కళావైభవంసాంస్కృతిక దినోత్సవంలో మాట్లాడుతూ వేసవి శిబిరాలలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న కళలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, వర్ధమాన కళాకారుడు ఆర్ సుచిర్ కీబోర్డ్, గిటార్ వాయిద్య పరికరాలతో నిర్వహించిన సంగీత విభావరి ఆహూతులను, విద్యార్థులను ఎంతో అలరించింది వాయిద్య పరికరాల సహకారంతో విద్యార్థులు ఆలపించిన పాటలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో పెంచికల్ దిన్న ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు ఉపాధ్యాయులు కొణతం వెంకటరెడ్డి కట్టా శ్రీనివాసరెడ్డి డాన్స్ మాస్టర్ రాజు సరస్వతి పాల్గొన్నారు

# ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూడాలి

హుజూర్ నగర్ రూరల్ ,మే 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగగిరి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి ఎడిస్ దోమ కాటు వల్ల వ్యాపిస్తుందని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.డెంగ్యూ వ్యాధి నివారణ, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.పాత టైర్లు, కూలర్లు, కుండీలు, కొబ్బరి చిప్పలు వంటి వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి డాక్టర్ చందన్ , పద్మ, సూపర్వైజర్ పద్మ ఆరోగ్య సిబ్బంది రత్న మేరీ,శివ కుమార్, సంతోషి,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

హుజూర్ నగర్ క్రైం, మే 16 ,ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు ఎస్ ఐ చలికంటి నరేష్ అన్నారు . శనివారం పోలీసు స్టేషన్ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయ రాదన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు, వ్యాపారస్తులు పూర్తిగా సహ కరించాలని కోరారు. సంచార దుకాణాలు రోడ్లపైకి రాకుండా ఖాళీ స్థలాల్లో పెట్టుకోవాలన్నారు.నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే జరిమానాలు వేయనున్నట్లు హెచ్చరించారు . వ్యాపారులే తమ దుకాణాల ఎదుట ప్రజల వాహనాలు నిలపకుండా పార్కింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో అనుమతి లేని గుట్కా, గంజాయి , మాదకద్రవ్యాలు, నిషేధిత వస్తువుల విక్రయాలపై నిఘాఉంచినట్లు చెప్పారు. అక్రమ వ్యాపారాలు, కొత్త వ్యక్తుల అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే, వెంటనే 100 కు సంచారం ఇవ్వాలని సూచించారు . సమావేశంలో ఏఎస్ఐ బలరాంరెడ్డి, లింగయ్య, జానీ, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు

## ఎస్సై శ్రీకాంత్ గౌడ్

## రోడ్డుపై ఆక్రమణలు తొలగించాలి

**గరిడేపల్లి, మే 16, ప్రభాతవార్త:** గరిడేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటానని తెలిపారు. మండల కేంద్రంలోని ట్రాఫిక్ సమస్యలను గుర్తించేందుకు ఆయన స్వయం మెయిన్ సెంటర్ నుంచి కల్మల్ చెరువు రోడ్డు వరకు నడుచుకుంటూ పరిస్థితిని పరిశీలించారు. రోడ్లపై వ్యాపారాల విస్తరణ, ఎక్కడపడితే అక్కడ వాహనాల పార్కింగ్ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించారు. పార్కింగ్‌కు కేటాయించిన హద్దులు దాటి రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులను హెచ్చరించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ బి. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం రోడ్డుపై ఇరువైపులా నిర్వహిస్తున్న వ్యాపారస్తులందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఫ్లాట్పామ్ ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు ఇష్టం



వచ్చినట్లు రోడ్డుపై పార్కింగ్ చేస్తే జరిమానా విధిస్తామని ఆయన తెలిపారు. ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తున్న యజమానులు చిరు వ్యాపారస్తులు ట్రాఫిక్ నియంత్రణ కోసం చేపడుతున్న చర్యలకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు. కోదాడు మిర్యాలగూడ ప్రధాన రహదారి కావటంతో ట్రాఫిక్ అధికంగా ఉందని దీంతోపాటు దుకాణాల ఎదుట పార్కింగ్ స్థలం ఆక్రమించడంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డుపైనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఇకనుంచి ఎవరు వాహనాలు రోడ్డుపై నిలబరాదని, ఫ్లాట్పామ్ ను ఆక్రమించి దుకాణాలు నిర్వహించే వ్యాపారస్తులందరూ స్వచ్ఛందంగా వాటిని తొలగించుకోవాలని ఆయన సూచించారు. ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఇరువైపులా దుకాణాలన్నిటిని పరిశీలిస్తూ వారికి పలు సూచనలు చేశారు.

# మండుటెండలోనూ వీడని పట్టుదల

## విద్యుత్ సిబ్బంది అంకితభావానికి సర్వత్రా ప్రశంసలు..

**కట్టంగూర్, మే 16, ప్రభాతవార్త,** భానుడి భగభగలకు జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికే భయపడుతున్న వేళ.. అటు ఎండ వేడిని, ఇటు ట్రాన్స్ఫార్మర్ల నుంచి వచ్చే సెగలను లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది అద్భుతమైన విధి నిర్వహణను చాటుకున్నారు. మండల కేంద్రమైన కట్టంగూర్ లోని విద్యుత్ సబ్ స్టేషన్లలో అకస్మాత్తుగా ఏర్పడిన సాంకేతిక ఇబ్బందుల వల్ల నిలిచిపోయిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు వారు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శ్రమించారు. ఉక్కపోతతో అల్లాడిన జనం.. రంగంలోకి దిగిన సిబ్బంది... తీవ్రమైన ఎండల కారణంగా లోడ్ పెరిగి, స్థానిక సబ్ స్టేషన్లలోని కొన్ని కీలక ట్రాన్స్ఫార్మర్లలో సాంకేతిక లోపాలు తలెత్తాయి. దీంతో కట్టంగూర్ మండల కేంద్రంలో ఒక్కసారిగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు మండు వేసవిలో తీవ్ర ఉక్కపోత తో అల్లాడిపోయారు. సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగారు. పైనుంచి ఎండ తీవ్రత.. మరోవైపు సాంకేతిక లోపంతో హీటెక్కిపోయిన ట్రాన్స్ఫార్మర్లు.. ఈ రెండింటి మధ్య విద్యుత్ సిబ్బంది అత్యంత సాహసోపేతం గా మరమ్మతు పనులు చేపట్టారు. చెమటలుటుకుతున్నా లెక్కచేయకుండా, ట్రాన్స్ఫార్మర్లపైకి ఎక్కి సమర్థవంతంగా మరమ్మతులు పూర్తి చేశారు. సిబ్బంది గంటల తరబడి శ్రమించి లోపాలను సరిచేయడంతో, విద్యుత్ సరఫరా మళ్లీ యథావిధిగా పునరుద్ధరించబడింది. "మాస్క్ లేదా రక్షణ కవచాలు ఉన్నా.. ఆ వేడిలో పని చేయడం అంత సులువు కాదు. కానీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారు." అని స్థానిక విద్యుత్ శాఖలో పనిచేసే లైన్ మెన్ రవికుమార్, విద్యుత్ సిబ్బంది గోషిక ఉమాపతిలు తెలిపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా, బాధ్యతాయుతంగా పనిచేసి తమకు ఉపశమనం కలిగించిన విద్యుత్ లైన్‌మెన్లు, ఇతర సిబ్బంది అంకితభావాన్ని స్థానిక ప్రజలు, పలువురు ప్రముఖులు ముక్తకంఠంతో అభినందిస్తు న్నారు. కష్టసమయంలో వారు చూపిన చొరవ నిజంగా ప్రశంసనీయమని కొనియాడుతున్నారు.

# పెరిక కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌ను సన్మానించిన నాయకులు

హుజూర్ నగర్ రూరల్, మే16, ప్రభాతవార్త:



తెలంగాణా రాష్ట్ర పెరిక కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన దొంగరి వెంకటేశ్వర్లు ను మండలం లోని బూరుగడ్డ వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్ , పిఏసిఎస్ చైర్మన్ మేకపోతుల వెంకయ్య లు ఘనంగా సన్మానించారు. శనివారం ఆయన నివాసంలో గ్రామ సర్పంచ్ యరగాని రాధా నాగరాజు, అరుణ్ కుమార్ దేశ్ముఖ్, దేవాలయ మాజీ చైర్మన్ యరగాని గురవయ్య, ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య, గువ్వల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ సమన్వయకర్త యరగాని మట్టపల్లి, యూత్ అధ్యక్షుడు బత్తిని వీరబాబు,యరగాని నర్సింహారావు, కనకదుర్గ ఆలయం చైర్మన్ బత్తిని వెంకన్న గౌడ్ ,చిమట సైదులు, యరగాని సతీష్ , మీగడ కోటయ్య లు దొంగరి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీరామలింగేశ్వర స్వామికి అమావాస్య పూజలు

చిట్యాల రూరల్, మే 16, ప్రభాతవార్త :



చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామ శివారులోని శ్రీరామలింగేశ్వర స్వామి గుట్ట వద్ద వైశాఖమాస బహుళ అమావాస్య పూజలను శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పలువురు దాతల సహకారంతో భక్తుల కోసం ఏర్పాటు చేసి అన్నప్రసాదం వడ్డించారు. ప్రతి అమావాస్య రోజున క్షేత్రానికి భక్తుల నుంచి విశేష ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి షెడ్ల వంటి వసతులు కల్పించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖను పలువురు భక్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ఏఐ టూల్స్ ఫర్ ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మే 16 మహాత్మా** గాంధీ విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల నాన్‌టీచింగ్ సిబ్బంది మరియు పరిపాలనా సిబ్బంది కోసం ఆఫీస్ అడ్మినిస్ట్రేటివ్ వర్క్ కోసం ఏ ఐ టూల్స్" అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని శనివారం విజయవంతంగా నిర్వహించారు.కంప్యూటర్ సైన్స్ ఇన్ఫర్మాటిక్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విభాగాధిపతి డా. ఎం. జయంతి అధ్యక్షత వహించగా ,టాస్క్ ( టి ఏ ఎస్ కే ) నుండి శ్రీ సాయి రాఘవేంద్ర ప్రధాన వక్తగా విచ్చేసి వివిధ రకాల ఏఐ టూల్స్ ను వివరించారు. ఆధునిక పరిపాలనకు అవసరమైన ఏఐ ఆధారిత కార్యాలయ ఆటోమేషన్, అధికారిక లేఖలు, నివేదికలు, నోటీసుల తయారీ, దత్తాంశ నిర్వహణ, డాక్యుమెంటేషన్, స్మార్ట్ ప్రెజెంటేషన్లు, కంటెంట్ సృష్టి, ఇమెయిల్ కమ్యూనికేషన్ వంటి అంశాలపై ఆయన సవివరంగా వివరణ ఇచ్చి ప్రత్యక్ష ప్రదర్శనలు చేశారు. బాధ్యతాయుతంగా, నైతికంగా ఏఐ టూల్స్ వినియోగంపై ఉత్తమ పద్ధతులను వివరించారు. అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది సత్వర స్పందనతో ప్రశ్నలు అడిగి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమం పరిపాలనా సామర్థ్యాన్ని, డిజిటల్ వర్క్‌ఫ్లో నిర్వహణను మెరుగుపర్చడంలో ఏఐ టూల్స్ వినియోగంపై స్పష్టమైన అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో రేఖ, నీలిమ, సునీత, ప్రగతి, నిర్మల, నాగయ్య, హేమంత్, ఉమా వివిధ విభాగాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు..



# అభ్యర్థుల డిపాజిట్లు గోల్‌మాల్

**తవ్వినా కొద్ది వెలుగులోకి వస్తున్న అక్రమాలు దారి మళ్ళిన నిధులపై నోరు విప్పని ఉన్నతాధికారులు అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు లక్షల్లో ఎన్నికల నిధులు దుర్వినియోగం ఎన్నికల నిర్వహణ ఖర్చులు ఇవ్వకుండానే అక్విటెన్సీలు ఎన్నికల నిధుల్లో అక్రమాల గుట్టురట్టు..?డిపాజిట్ డబ్బులు డైవర్ట్ రిఫండ్ మాయాజాలం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : జిల్లాలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భారీ ఆర్థిక అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణలు రోజురోజుకూ తీవ్ర రూపం దాలుస్తున్నాయి. ఎన్నికలు ముగిసి ఐదు నెలలు దాటిపోయినా అభ్యర్థులు చెల్లించిన డిపాజిట్ డబ్బులు తిరిగి చెల్లించకపోవడం, ఎన్నికల నిర్వహణలో ఖర్చు చేసిన పంచాయతీ కార్యదర్శులకు బిల్లులు క్లియర్ చేయకుండానే చెల్లించినట్లు అక్విటెన్సీలు సృష్టించారన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతున్నాయి. తవ్వినకొద్దీ కొత్త కొత్త అక్రమాల బాగోతం వెలుగులోకి వస్తుండటంతో సంబంధిత శాఖ అధికారుల్లో గుబులు మొదలైంది. జిల్లాలోని 427 గ్రామపంచాయతీలు, 3704 వార్డు స్థానాలకు డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం సుమారు రూ.4.23 కోట్ల నిధులను విడుదల చేసింది. అయితే క్షేత్రస్థాయిలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శులకు మాత్రం ఒక్క రూపాయి కూడా అందలేదని తెలుస్తోంది. ఎన్నికల సామగ్రి, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఫర్నిచర్, తాగునీరు, విద్యుత్, సిబ్బంది వసతి, రవాణా వంటి ఖర్చుల కోసం పలువురు కార్యదర్శులు వ్యక్తిగతంగా అప్పులు తెచ్చి రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు వెచ్చించినట్లు సమాచారం. ఇప్పటికీ బిల్లులు క్లియర్ కాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, కొన్ని మండలాల్లో ఎన్నికల ఖర్చులు చెల్లించినట్లు తప్పుడు అక్విటెన్సీలు తయారు చేసి పైస్థాయి అధికారులకు పంపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు డబ్బులు అందకపోయినా అందుకున్నట్లుగా సంతకాలు తీసుకున్నారా..? లేక నకిలీ పత్రాలు సృష్టించారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోందని సమాచారం. కొందరు కార్యదర్శులు ఉన్నతాధికారులకు, విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీ స్థానాలకు, 37 04 వార్డు స్థానాలకు సుమారుగా7868 మంది పోటీ చేశారు .ఇందులో 203స్థానాలు బీసీలకు ,101 స్థానాలు బీసీలకు, ఎస్సీలకు 74 ,ఎస్టీలకు 49 స్థానాల చొప్పున సర్పంచ్ స్థానాలు రిజర్వు అయ్యాయి.

### డిపాజిట్ డబ్బులు దుర్వినియోగమే

..! మరోవైపు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నుంచి వసూలు చేసిన డిపాజిట్ డబ్బుల వ్యవహారం ఇప్పుడు మరింత వివాదాస్పదంగా మారింది. సర్పంచ్ స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి రూ.1000 చొప్పున, జనరల్ అభ్యర్థుల నుంచి రూ.2000 చొప్పున డిపాజిట్లు వసూలు చేశారు. వార్డు సభ్యుల స్థానాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నుంచి రూ.250, జనరల్ అభ్యర్థుల నుంచి రూ.500 చొప్పున డబ్బులు తీసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దిష్ట ఓట్ల శాతం సాధించిన అభ్యర్థులకు ఈ డిపాజిట్ మొత్తాలను తిరిగి చెల్లించాలి. కానీ ఐదు నెలలు గడిచినా ఒక్క అభ్యర్థికీ డబ్బులు తిరిగి అందలేదని తెలుస్తోంది. ప్రతి మండలంలో డిపాజిట్ల రూపంలో సుమారు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలైనట్లు సమాచారం. జిల్లా వ్యాప్తంగా ఇది లక్షల్లోకి చేరినట్లు అంచనా. ఈ మొత్తాలు ప్రభుత్వ ఖజానాలో జమయ్యాయా..? లేక మధ్యలోనే దారి మళ్లాయా..? అన్న ప్రశ్నలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సంబంధిత శాఖ అధికారులు మాత్రం ఈ వ్యవహారంపై నోరు విప్పకుండా మోనం పాటించడం అనుమానాలకు తావిస్తోంది. కొన్ని మండలాల్లో డిపాజిట్ రీఫండ్‌లకు సంబంధించిన రికార్డులు సక్రమంగా నిర్వహించలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల పేర్లు, చెల్లించిన మొత్తం, తిరిగి చెల్లించిన వివరాలు నమోదు చేసే రిజిస్టర్లు కూడా అందుబాటులో లేవని సమాచారం. దీంతో రికార్డుల తారుమారుపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### డబ్బులు చెల్లిస్తామని ఏర్పాట్లు చేయించారు

... ఎన్నికల నిర్వహణలో పనిచేసిన పలువురు సిబ్బంది మొదట డబ్బులు వస్తాయని చెప్పి ఖర్చులు చేయించారు.. ఇప్పుడు అడిగితే ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నార ్నటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. మరోవైపు అభ్యర్థులు కూడా తమ డిపాజిట్ డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా స్పష్టమైన సమాధానం లభించడం లేదని వాపోతున్నారు.ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపడితే భారీ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల నిధుల వినియోగం, డిపాజిట్ మొత్తాల జమ, రీఫండ్ ప్రక్రియ, తప్పుడు అక్విటెన్సీల వ్యవహారంపై ఆడిట్ నిర్వహించాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే కొందరు బాధితులు ఆధారాలు సేకరిస్తుండగా త్వరలోనే అధికారిక ఫిర్యాదులు వెల్లువెత్తే అవకాశం కనిపిస్తోంది. ఎన్నికల నిధుల వ్యవహారం ఇప్పుడు జిల్లాలో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. విచారణ జరిగితే ఎవరెవరికి ఉచ్చులు బిగుస్తాయోనన్న భయంతో సంబంధిత అధికారుల్లో టెన్షన్ నెలకొన్నట్లు సమాచారం.

# ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలి

**..10 రోజుల్లో ఐకేపీ లలో ధాన్యన్ని మిల్లులకు తరలించాలి జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

**మిర్యాలగూడ, మే 16 ప్రభాతవార్త**



రైస్ మిల్లర్లు ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేసి 10 రోజుల్లో ఐకేపీ కేంద్రాలలో ఉన్న ధాన్యన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలని నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశించారు. శనివారం జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ తో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 6 లక్షల 76 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్న కలెక్టర్ ఇంకా 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో మిల్లర్లు జాప్యం చేయకుండా ధాన్యాన్ని అన్లోడింగ్ చేయాలని, హమాలీల కొరత లేకుండా చూడాలన్నారు. ప్రతిరోజూ కనీసం 400 లారీల ధాన్యాన్ని మిల్లులలో దించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం అయితే ఖాళీ అయిన ఐకేపీ కేంద్రాల హమాలీలను కూడా అన్లోడింగ్ పనులకు వినియోగించుకోవాలని సూచించారు. లోడింగ్ కోసం మిర్యాలగూడ లారీ అసోసియేషన్ అదనంగా 50 లారీలను అందుబాటులో ఉంచాలని, మిల్లర్లకు ప్రభుత్వపరంగా పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి వెంకటేష్, మిర్యాలగూడ డీఎస్పి రాజశేఖర్ రాజు, పౌర సరఫరాల డిఎం రాంపత్తి నాయక్, తహసిల్దార్ శ్రీనివాస్, మిల్లర్లు అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బోగవెల్లి వెంకటరమణ చౌదరి (బాబి), నవీన్,శ్రీరామ్, రైస్ మిల్స్ యజమానులు అధికారులు పాల్గొన్నారు

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలి

**బీబీనగర్, మే 16 ప్రభాతవార్త:**

రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేయాలని మండల రైతు బంధు సమితి మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని చిన్న రావుల పెల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం బట్టు గూడెంలోని రైస్ మిల్ సందర్శించి యాజమాన్యంతో మాట్లాడారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వ హాయంలో వ్యవసాయం పండుగలా ఉండగా నేడు కాంగ్రెస్ పాలనలో దండగలగా మార్చారన్నారు. రైతుల పండించిన ప్రతి గింజను తేమ కటింగ్ చేయకుండా కొనుగోలు చేయాలని, మూకలు కటింగ్ చేయకుండా వడ్లను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు ఎంతో కష్టపడి పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లు యాజమాన్యం తేమ పేరుతో కటింగ్ చేయడం సరికాదని దానివల్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో నెల రోజులుగా ధాన్యం రాశులు కొనుగోలు జరగక అలాగే ఉండిపోవడం రైస్ మిల్లర్లు ధాన్యం ఎత్తకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షం భయంతో రైతులు ఆందోళన చెపుతున్నారని అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పేరుకుపోయిన లారీలు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రారంభోత్సవాలు రిబ్బన్ కటింగ్ కార్యక్రమాలకు వచ్చే ప్రజాప్రతినిధులు రైతుల సమస్యలపై మాత్రం స్పందించడం లేదని విమర్శించారు. ప్రతి ధాన్యం గింజలు కొనుగోలు చేయాలని మూడు నుంచి నాలుగు రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్, మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ లు కొమిరే శ్రీకాంత్, కొలను శ్రీ వాణి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, నాయకులు బద్ధం శేఖర్ రెడ్డి, అమృతం శివ కుమార్, సోము రమేష్, బానోత్ నరేందర్ నాయక్, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడకాల శివ రైతులు నాయకులు పాల్గొన్నారు



# వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు లంచం

**డబ్బులు డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ ఉద్యోగి అరెస్ట్ రైతు నుంచి లంచం స్వీకరిస్తూ చిక్కిన టీజీఎస్పీడీసీఎల్ సిబ్బంది**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



:యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు టీజీఎస్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్‌మన్ (ఏఎల్ఎం) పప్పుల రమేష్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కాడు. రైతు వ్యవసాయ బోర్‌వెల్‌కు విద్యుత్ సరఫరా కల్పించేందుకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్ అమర్చే పనికి అధికారిక అనుకూలం చూపిస్తానని రూ.35 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారుని నుంచి లంచం తీసుకుంటుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి రూ.35 వేల ముద్రిత నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ లాభం పొందేందుకు విధులను నిజాయితీగా నిర్వహించలేదని ఏసీబీ పేర్కొంది. నిందితుడిని అరెస్ట్ చేసి నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఫిర్యాదుదారుని వివరాలను భద్రతా కారణాల రీత్యా గోప్యంగా ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ సూచించింది

## దుకాణాలకు టెండర్ వేయాలని మంత్రులకు వినతి



**యాదగిరిగుట్ట మే 17 ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో గత కొన్ని సంవత్సరాలుగా వర్తక సంఘం పేరు పై దుకాణాలను టెండర్ వేయకుండా దేవస్థానం ఆదాయానికి సుమారు 30 కోట్ల ఆదాయం గండి కొడుతూ వ్యాపారులు లబ్ధి పొందుతున్నారని కోరుతూ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి దేవాదాయ శాఖ కొండా సురేఖ లకు వినతి పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ కొండపైన కల సెల్ఫోన్ లగేజీ కౌంటర్ సంవత్సరానికి రెండు కోట్ల 62 లక్షలు అలాగే దీపారాధనకు కేవలం 11 నెలలకు కోటి పది లక్షలు టెండర్ పై ఆదాయం వస్తుండగా దుకాణాలపై మాత్రం కోటి 69 లక్షల దేవస్థానంలో జమ చేస్తున్నారని దీనిపై దేవస్థానం అధికారులు మాట్లాడటం లేదని సమితి సభ్యులు ఆరోపించారు. గతంలో కొండపై వివిధ పేర్లతో 112 తాత్కాలిక దుకాణాలు టెండర్ల ద్వారా తీసుకున్న టెండర్ దారులు కార్యక్రమంలో సంఘం పేరుతో దుకాణాలను నడుపుతున్నారని ఇంత అన్యాయం జరుగుతున్న దేవస్థానం అధికారులకు చీమకుట్టినట్లు లేదని ఆరోపించారు. దుకాణ వ్యాపారదారులు దుకాణాలను టెండర్లు వేయకుండా దేవస్థానం అధికారులతో కొమ్ముకై దుకాణాలు నడుపుకుంటున్నారని ఆరోపించారు. ఇట్టి దుకాణాలను టెండర్లు వేస్తే ఆ టెండర్లలో నిరుద్యోగ యువకులు తీసుకునే అవకాశం ఉందని అలాగే దేవస్థానానికి కూడా ఆదాయం పెరుగుతుందని సమితి సభ్యులు తెలిపారు కావున వెంటనే ఇట్టి దుకాణాలను టెండర్లు వేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చేకూర్చాలని మంత్రులకు వినతి పత్రాలను అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు

**తుర్కపల్లి మే 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగుల శ్రీనివాస్ ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు వేముల లక్ష్మీ దశరథ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ప్రతి విషయంలో బీఆర్ఎస్ నాయకులతో చేతులు కలిపి పార్టీని దిగజారుస్తున్నారని అన్నారు. దీనికి నిదర్శనంగా నిన్న జరిగిన శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రమాణస్వీకారంలో మొత్తం బిఆర్ఎస్ నాయకులతో ఉన్నారని, కాంగ్రెస్ కార్యకర్త కూడా లేరని, ట్రస్ట్ బోర్డు సభ్యురాలైన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కందుకూరి బిక్షపతి, నారా బిక్షపతి పాల్గొన్నారు

## విద్యా వారోత్సవాల్లో విద్యార్థిని అభినందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



**తుర్కపల్లి, మే 16 ప్రభాతవార్త**

విద్యా వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుర్కపల్లి మండలం మోడల్ స్కూల్ విద్యార్థిని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అభినందించారు. క్రీడారంగంలో జాతీయస్థాయి లో ఆడిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఏయమల అంజలి వాలీబాల్ స్కూల్ గేమ్స్ అండర్ 19 విభాగంలో జాతీయస్థాయిలో మధ్యప్రదేశ్ లో జరిగిన జాతీయస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నది. తెలంగాణ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో చదువుతున్న ఇంటర్ సెకండియర్ సిఇసి చదువుతున్న వాసాలమర్రి విద్యార్థిని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు పల్లె రమేష్ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు

## దత్తాయపల్లిలో జనగణన సర్వే



**తుర్కపల్లి ,మే 16 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో శనివారం జనగణన సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొనతం వెంకటరెడ్డి సూపర్వైజర్ గా శ్రీధర్ ఎన్యుమరేటరుగా జన గణన సర్వేను నిర్వహిస్తూ క్లస్టర్ పరిధిలోని సిఆర్పి వీరస్వామి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి సర్వేలో భాగంగా ప్రవేట్ పాఠశాలలకు వెళుతున్నటువంటి విద్యార్థుల తల్లిదండ్రులను కలిపి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే విధంగా అవగాహన కల్పించారు

## తోటి మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**రాజాపేట మే 16 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని లక్ష్మక్క పల్లి గ్రామానికి చెందిన ఇంజ బిక్షపతి ఇటీవల మృతి చెందాడు. తోటి మిత్రుడు ఇంజ అనిల్ తండ్రి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయం 2017 18 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## టి ఆర్ పి పార్టీ ఆలేరు మండల, పట్టణ కమిటీల ఎన్నిక



**ఆలేరు, మే 16 (ప్రభాతవార్త):**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు కొమరిశెట్టి నరసింహులు ఆధ్వర్యంలో టి ఆర్ పి పార్టీ ఆలేరు మండల మరియు పట్టణ కమిటీలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు మండల అధ్యక్షునిగా చింతపండు వెంకటేష్, ఆలేరు పట్టణ అధ్యక్షునిగా చక్కెరవి, పట్టణ ఉపాధ్యక్షునిగా కొండ పరమేష్ లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ. పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉషా చింతకింది, లూనావత్ నరేందర్, లక్ష్మణ్ నాయక్, నవీన్ నాయక్, సంగురాజు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ll కేవీ షార్ట్‌సర్క్యూట్‌తో గడ్డివాము దగ్ధం..

**ఆలేరు, మే 16 (ప్రభాతవార్త):**



కొల్లూరు గ్రామంలో శనివారం మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో జరిగిన విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా రైతు గంగరాజు రామకృష్ణకు చెందిన గడ్డివాము అగ్నికి ఆహుతైంది. వ్యవసాయ బావి సమీపంలో ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్‌లో సార్క్ సర్క్యూట్ ఏర్పడటంతో మంటలు చెలరేగి, సుమారు 300 నుండి 400 గడ్డి మోపులు దగ్ధమైనట్లు రైతు తెలిపారు. ఈ ఘటనతో తీవ్రంగా నష్టపోయిన రైతు గంగరాజు రామకృష్ణ కన్నీటి పర్యంతమై ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, ఎస్సై అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ సిబ్బంది వలిగొండ శ్రీకాంత్ నేతృత్వంలో మంటలను అదుపు లోకి తీసుకొచ్చారు. ఘటన స్థలాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పరిశీలించి రైతుకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, ఉపసర్పంచ్ గాజుల దశరథ, మాజీ ఎంపీటీసీ కోరుకొప్పుల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, టీపీడీసీఎల్ లైన్మెన్ గంగరాజు రామచంద్రయ్య, వట్టపు కుమార్ స్వామి, బీఆర్ఎస్ నాయకులు బాకీ యోహాన్, గ్యాదపాక మధు, బీజేపీ నాయకులు కాంద్రాజు శ్రీనివాస్, కాంద్రాజు రాజా, కాన్రాజ్ వేణు, నర్సింహులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలో గందరగోళం..

### .అయోమయోగంలో ధరఖాస్తుదారులు

**మునుగోడు,మే16,ప్రభాతవార్త:**

మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం 2025-26 సంవత్సరమునకుగాను ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ఇంటర్వ్యూలో గందరగోళం చోటుచేసుకుంది.మండల వ్యాప్తంగా దాదాపుగా రెండు వందలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది.అధికారుల నియంత్రణ లోపం ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలన ధరఖాస్తుదారులు ఒక్కసారిగా గుమిగుడారు.గ్రామాల వారిగా లబ్ధిదారుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలకు పిలవకుండా కౌంటర్లను ఏర్పాటు చేయకుండా ఉండడంతో ఒకరిపై మరొకరు నెట్టివేసుకోవడంతో సమస్యలు తలెత్తాయి.ఈ సమస్యలు ఇలా ఉండగా,కనీసం ధరఖాస్తుదారులకు పత్రాల విషయంలో సరైన సమాచారం గ్రామస్థాయిలో అధికారులు



అందించకపోవడంతో వారు అయోమయంలో పడ్డారు. ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు,ప్రాజెక్టు రిపోర్టులు,పాస్ ఫోటోలు,రేషన్,ఆధార్ కార్డు వంటి పత్రాలు సరిగా లేకపోవడంతో ఇంటర్వ్యూలో లబ్ధిదారుల రుణాల ఎంపికకు తిరస్కరించే అవకాశం ఉందని వారు అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు విషయంలో నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకర్లు సిబిల్‌స్కోర్ ప్రామాణికంగా ఎంపిక ఉంటుందని తెలపడంతో ధరఖాస్తుదారులు పరేషాన్ చెందుతున్నారు.మండల ప్రత్యేక కమిటీ అధికారులు మరో మారు ఆలోచించి బ్యాంకర్ల విషయంలో సిబిల్ స్కోర్ నిబంధన ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యుగంధర్ రెడ్డి,వివిధ బ్యాంకుల సంబంధిత మేనేజర్లు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### సొంత నిధులతో ఫీడర్ ఛానల్ కాలువ పునరుద్దరణ

## ...పెద్ద చెరువులకు నేరుగా నీరు

**మునుగోడు,మే16,ప్రభాతవార్త:**

పలివెల నుండి ఎలగలగూడెం మీదుగా జక్కల వారి గూడెం చెరువుకు అక్కడి నుండి మునుగోడు పెద్ద చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్ కాలువ మట్టి,కంప చెట్లతో మూసుకుపోయి నీరు రావడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్నీ స్థానిక నేతలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫీడర్ ఛానల్ కాలువను ఎంత ఖర్చైనా పునరుద్ధరించాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. వ్యక్తిగత సిబ్బంది స్థానిక నాయకులు కలిసి పునరుద్ధరణ పనులు ప్రారంభించారు.ఫీడర్ ఛానల్ కాలువ పునరుద్దరణతో ఎలగలగూడెం,జక్కలవారి గూడెం,మునుగోడు పెద్ద చెరువులకు నేరుగా నీరు అందనుంది.పలివెల గ్రామం నుండి వెలగలగూడెం చెరువు,అక్కడినుండి జక్కలవారిగూడెం చెరువు,అక్కడనుండి మునుగోడు పెద్ద చెరువు వరకు సుమారు 8 కిలోమీటర్లమేరఉన్న ఫీడర్ ఛానల్ కాలువ పూడికతోపాటు కంప చెట్లను తొలగిస్తున్నారు.ఈ పనులవల్ల రాబోయే వర్షాకాలంలో చెరువులు నిండే అవకాశం ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిబిజి రాంజీ రద్దుచేసే వరకు పోరాడుతాం...

మునుగోడు,మే16,ప్రభాతవార్త:



బిబిజి రాంజీ రద్దుచేసి,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించే వరకు రైతు ఉద్యమాల స్ఫూర్తితో ఐక్యంగా పోరాడుతమని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య తెలిపారు.శనివారం మునుగోడు మండలంలోని కొరటికల్లు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి,ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల పేదలకు ఉపాధిపని ఎటప్పాలని, పనిదినాలను 200రోజులకుపెంచాలని,రోజు కూలి రూ 800 ఇవ్వాలని దేశవ్యాప్తంగా ఆందోళన,పోరాటాలు ఉధృతం అవుతున్న తరుణంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి,దీని స్థానంలో విబిజి రామ్ జి చట్టాన్ని తెచ్చిందని అన్నారు. గతంలో 90 శాతం నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 60 శాతం మాత్రమే ఇస్తామ 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని నిర్ణయం చేసిందని, పని దినాలను వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనిని బంద్ చేస్తామని పేర్కొందని తెలిపారు.ఇది రాజ్యాంగబద్ధమని హక్కును హరించడమేనన్నారు.పని కల్పించే బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకోవాలని చూస్తున్నదని ఆరోపించారు.తక్షణమే ఈ విధానాలను రద్దు చేయాలని, కూలీల పొట్ట కొట్టే విబిజీ రాంజీ చట్టంరద్దు చేయాలని,పాత చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, ఫీల్డ్ అసిస్టెంట్ వల్లూరి లింగయ్య,ఉపాధిహామి సంఘం గ్రామ అధ్యక్షులు పాలంచి లక్ష్మయ్య,కార్యదర్శి అద్దంకి సైదమ్మ,ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య.సహాయ కార్యదర్శి మందుల వెంకటేశం కోశాధికారి అయితగోని సరిత,సంఘ నాయకులు ఐతరాజు బుగ్గయ్య,చిలకరాజు సునీత,మందుల ధనలక్ష్మి ,బొడ్డుపల్లి సైదులు బొల్లం కృష్ణయ్య, మందుల సర్వయ్య, మిరియాల యాదయ్య,పార్వతమ్మ,గొట్టెముక్కల రాములు,మలిగ పద్మ ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్న గ్రామ శాఖ అధ్యక్షుడు



తుర్కపల్లి మే 16 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాగుల శ్రీనివాస్ ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్ నాయకులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు వేముల లక్ష్మీ దశరథ అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గ్రామానికి సంబంధించిన ప్రతి విషయంలో బీఆర్ఎస్ నాయకులతో చేతులు కలిపి పార్టీని దిగజారుస్తున్నారని అన్నారు. దీనికి నిదర్శనంగా నిన్న జరిగిన శ్రీ వెంకటగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ప్రమాణస్వీకారంలో మొత్తం బిఆర్ఎస్ నాయకులతో ఉన్నారని, కాంగ్రెస్ కార్యకర్త కూడా లేరని, ట్రస్ట్ బోర్డు సభ్యురాలైన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ప్రమాణ స్వీకారం లో పాల్గొన్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిపై పార్టీ అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కందుకూరి బిక్షపతి, నారా బిక్షపతి పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు కలిసికట్టుగా రూ. 86 వేల విరాళం సేకరణ

## చిన్నారి రూపకు ఎంఈఓ చే అందజేత

తల్లాడ, మే 16, ప్రభాతవార్త



నిత్యం కయ్యానికి కాలు దువ్వే గురువులు ఎందుకు ఈ మధ్య ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలిసి రావడం తాజాగా ఓ నిరుపేద విద్యార్థిని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఉపాధ్యాయ సంఘాలు కలిసికట్టుగా ఆదుకోవడానికి చూపిన మానవత్వంపై ప్రజలనుండి మద్దతు లభిస్తుంది. సాధారణంగా ఉపాధ్యాయులు కుటుంబంలో ఒకరు ఉపాధ్యాయ వృత్తి చేస్తుంటే ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరించడం ఒక ఎత్తైతేఇద్దరు ఉద్యోగాలు చేస్తుంటే ఖర్చుల విషయంలో భిన్నంగా వ్యవహరించడం చూస్తుంటాం. కాని దానికి భిన్నంగా బిల్లుపాడుకు చెందిన మోగునూరి రూప నల్లవ తరగతి చదువుతూ తీవ్రమైన అనారోగ్యంతో హైద్రాబాద్లోని నీలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఇంత వరకు బాగానే ఉన్నా ఉపాధ్యాయుల్లో సంఘాలకతీతంగా ఒక్కసారే మానవత్వం వెల్లివిరిసింది. సంఘాలకతీతంగా విరాళాలు సేకరించి రూ. 86 వేలు శనివారం రూప తల్లిదండ్రులకు అందజేసి తమ ఉదారతను చాటుకోవడం ఉపాధ్యాయ వర్గాల్లో కూడా ఆశక్తి నెలకొల్పేలా ఉంది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న రూప పరిస్థితి చూసి ఉపాధ్యాయులు ఎవరికి వారు తమ యూనియన్లో సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసి, రూప కుటుంబాన్ని ఆదుకోవడానికి పీఆర్టియూ, యూటిఎఫ్, టిపిటిఎఫ్ నేతలు కలిసి కట్టుగా రూప ఇంటికి వెళ్ళి విరాళం అందజేయడం శుభపరిణామం భావించవచ్చు. దీనికి తోడు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ఒక్క తాటిపైకి వచ్చిన ఉపాధ్యాయులు నెల రోజుల వ్యవధిలో మండల స్థాయిలో ఉపాధ్యాయ సంఘనాయకులు అంతా కలిసి సేకరించిన మొత్తాన్ని అందజేయడం ఈ దశాబ్ద కాలంలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. కొంత మంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తి చేసుకుంటూ కార్పోరేట్ కంపెనీలకు బ్రోకర్లుగా వ్యవహరిస్తుండగా అలాంటి వారిపై సంఘాలు ఎందుకు ఖండించడం లేదో ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సహాయాన్ని ఎంఈఓ ఎన్. దామోదర ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేయగా ఆయన సహచరి సరోజిని, టిపిటిఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షులు వడ్డే వెంకటేశ్వరరావు, అద్దంకి గోపాల కృష్ణ, తాళ్ళూరి శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, సహచర ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి మహేష్, పడాల తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నిరసన



మర్రిగూడ,మే16,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ గ్యాస్ పెంపుదలపై మర్రిగూడ సిపిఐ జిల్లా నాయకులు ఈదుల బిక్షం రెడ్డి,బుర్ర శేఖర్ ఆధ్వర్యంలో వట్టిపల్లి చౌరస్తాలో శనివారం నిరసన చేపట్టారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని,లేని పక్షంలో మరింత ఆందోళన చేపడుతామని పలువురు నాయకులు ఆ పార్టీ జెండాలతో ఆందోళన చేపట్టారు.

# సొంత నిధులతో ఫీడర్ ఛానల్ కాలువ పునరుద్ధరణ

## ...పెద్ద చెరువులకు నేరుగా నీరు

మునుగోడు,మే16,ప్రభాతవార్త:



పలివెల నుండి ఎలగలగూడెం మీదుగా జక్కల వారి గూడెం చెరువుకు అక్కడి నుండి మునుగోడు పెద్ద చెరువుకు వచ్చే ఫీడర్ ఛానల్ కాలువ మట్టి,కంప చెట్లతో మూసుకుపోయి నీరు రావడానికి ఇబ్బందిగా ఉన్న విషయాన్నీ స్థానిక నేతలు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి దృష్టికి తీసుకురాగా,వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫీడర్ ఛానల్ కాలువను ఎంత ఖర్చైనా పునరుద్ధరించాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. వ్యక్తిగత సిబ్బంది స్థానిక నాయకులు కలిసి పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. ఫీడర్ ఛానల్ కాలువ పునరుద్ధరణతో ఎలగలగూడెం,జక్కలవారి గూడెం,మునుగోడు పెద్ద చెరువులకు నేరుగా నీరు అందనుంది.పలివెల గ్రామం నుండి వెలగలగూడెం చెరువు,అక్కడినుండి జక్కలవారిగూడెం చెరువు,అక్కడనుండి మునుగోడు పెద్ద చెరువు వరకు సుమారు 8 కిలోమీటర్లమేరఉన్న ఫీడర్ ఛానల్ కాలువ పూడికతోపాటు కంప చెట్లను తొలగిస్తున్నారు.ఈ పనులవల్ల రాబోయే వర్షాకాలంలో చెరువులు నిండే అవకాశం ఉండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ,ఎమ్మెల్యే రాజగోపాల్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముందస్తు విత్తనాలు చల్లకండి: ఏడిఏ



తల్లాడ, మే 16, ప్రభాతవార్త

రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు మేరకు ముందస్తుగా పచ్చి విత్తనాలు వేసుకోవద్దని సత్తుపల్లి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వి. శ్రీనివాసరెడ్డి కోరారు. శనివారం నారాయణపురంలో ఏఓ ఎండి. తాజుద్దీన్, ఏఈఓ ఎస్కె. కౌసర్తో కలిసి రైతులకు పత్తి విత్తనాలు చల్లడంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థిరమైన వర్షపాతం నమోదై భూమిలో తగిన తేమ ఏర్పడ్డ అనంతరమే రైతులు పత్తి విత్తనాలు విత్తడం శ్రేయస్కరం అన్నారు. విత్తే ముందు సరిపడ తేమ, అనుకూల ఉష్ణోగ్రతలు అవసరమని గుర్తు చేశారు.

# చేయూత పెన్షన్ లబ్ధిదారుల అథంటికేషన్ ఫొటోలు

తల్లాడ, మే 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో చేయూత పథకం క్రింద లబ్ధిదారుల ఫేస్ అథంటికేషన్ ఫొటోలను పంచాయితీ కార్యదర్శి షేక్ సిద్ధిఖ్మియా ఆధ్వర్యంలో కొనసాగించారు. ముందస్తుగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ఫేస్ అథంటికేషన్ శ్రీకారం చుట్టడంతో కార్యదర్శి లబ్ధిదారులను పిలిచి, ఈ కార్యక్రమం చేపట్టారు.

# ట్రాక్టర్ ఢీకొని బిల్లుపాడు వాసి మృతి

తల్లాడ, మే 16, ప్రభాతవార్త



మండల పరిధిలోని బిల్లుపాడుకు చెందిన లింగం నరసింహారావు (35) బోనకల్, ఆంధ్రా సరిహద్దు గ్రామాల వద్ద ట్రాక్టర్ను ఢీకొన్న సంఘటనలో మృతి చెందాడు. ఆంధ్రా వెళ్ళి తిరిగి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ట్రాక్టర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామ స్థులు తెలిపారు. గ్రామంలో ఎంతో సౌమ్యుడిగా ఉండే నరసింహారావు మరణంతో బిల్లుపాడులో విషాదం నెలకొంది. నరసింహారావుకు భార్య, కుమారుడు ఉన్నారు.